తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం\ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 23 నవంబర్ 2024 | పేజీలు-18

## సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలి



- మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం
- విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న 149 మంది ఎస్సీటీపీసి కానిస్టేబుళ్ళు
- ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి
- చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి
- పోలీసు సేవలో ప్రతి ఒక్కరూ అంతర్భాగమే
- జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి



## జంపింగ్ జంపాగ్‌లకు
# బిగ్ రిలీఫ్

- తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి
- ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు తీర్పు
- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సీజే ధర్మాసనం తీర్పు
- సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసిన సీజే ధర్మాసనం
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలి

హైదరాబాద్

జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో బిగ్ రిలీఫ్ లభించింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పిల్ దాఖలైంది. బీఆర్ఎస్ పార్టీపై గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై - మిగతా2లో

## న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి
# మూలస్తంభం

హైదరాబాద్



ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కార్యక్రమాలతో టెక్నాలజీలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన చెప్పారు. కామన్వెల్త్ మెడ్-ఆర్బ్ కాన్ఫరెన్స్- 2024 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "న్యాయవ్యవస్థ మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. కానీ, భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారింది. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరం. మధ్యవర్తిత్వం, చర్చల ద్వారా వీలైనంత త్వరగా సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవాలి. అలా చేయడం - మిగతా2లో

## కాంగ్రెస్‌లో కష్టపడే
# వారికే గుర్తింపు

- ఇందుకు సాక్ష్యం కొండపోచమ్మ పునర్జీవన కమిటే
- టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు
- పోలీసుల మధ్య అమ్మవారి దర్శనం
- పూర్తి స్థాయి కమిటీ ఇక లేనట్లేనా..?
- పునర్జీవన కమిటీని మారుస్తారా..?

జగదేవపూర్:నవంబర్22(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలం తిగునర్సాపూర్ గ్రామ సమీపంలో గల శ్రీ కొండపోచమ్మ ఆలయ సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ పునర్జీవన కమిటీని నియమిస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. - మిగతా2లో



# సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలి

మెదక్ (ప్రజాజ్యోతి )



పోలీసు వ్యవస్థలో విజయం సాధించాలంటే కుటుంబ సభ్యుల సహకారం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 149 మంది ఇందులో 52 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 26 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 56 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు, 15 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈ రోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమని అన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ , కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలని. పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతే కాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు కట్టడి చేస్తూ సమాజంలో చెడును నిర్మూలిస్తూ సమాజంలో పోలీస్ విధులు నిర్వహిస్తారు కాబట్టి మీరు చేసే ప్రతీ పనిని సమాజంలో ప్రతీ ఒక్కరు గమనిస్తుంటారని అందుకే మీరు మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలని తెలియజేశారు. మీ యొక్క సత్ప్రవర్తన, వ్యవహార శైలితో ప్రజల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగము కల్పించకుండా పోలీసు శాఖ యొక్క పేరు ప్రతిష్టలను పెంచుతారని, ప్రతీ ఒక్కరు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని మనసార భావిస్తానని అన్నారు. జిల్లాకు మరియు మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్ , సాయుధ ధళ డిఎస్పీ . రంగ నాయక్, ఏ.ఓ శ్రీమతి మణి, సూపరింటెండెంట్ వలియా నాయక్,ఆర్.ఐ . శైలేందర్,. అల్తాఫ్, ఆర్. ఎస్.ఐలు .నరేష్, మహిపాల్ మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో కష్టపడే వారికే గుర్తింపు




-మొదటిపేజీ తరువాయి

జగదేవపూర్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన లింగాని వజ్రమ్మ, బిజీ వెంకటాపూర్ గ్రామానికి చెందిన నరేష్, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆగమల్లు, రాంనగర్ గ్రామానికి చెందిన కోట ఆశయ్యలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ కమిటీ గతంలో ఎన్నాడు విధంగా కొండపోచమ్మ ఆలయానికి నలుగురు సభ్యులతోటి పునర్జీవన కమిటీ నియమించడంతో శుక్రవారం మండలంలోని చర్చనీయాంశంగా మారింది. దేవాలయ అర్చకులు, దాతలు లేకుండానే ఇదేమీ కమిటి అని మండలం పలువురు నేతలు చర్చించుకోవడం జరిగింది. ఇదే క్రమంలో పునర్జీవన కమిటీ సభ్యులు అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తున్నారని సమాచారం తెలియడం, స్థానిక గ్రామస్తులు, మరియు కాంగ్రెస్ లో మరో వర్గం కార్యకర్తలు ఆలయం వద్ద ఘర్షణ దిగే అవకాశం ఉండవచ్చని భావించిన పోలీసులు ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం నాలుగు గంటల ప్రాంతంలో అమ్మవారి ఆలయానికి గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ మర్కుక్ గౌరారం ఎస్సైలు చంద్రమోహన్, దామోదర్, కరుణాకర్ రెడ్డి లతో పాటు పోలీస్ సిబ్బంది ఆలయం వద్దకు చేరుకున్నారు. అరగంట తర్వాత టీపీసీసీ అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు తన వర్గం నేతలు, పునర్జీవన కమిటీల సభ్యులు కమిటీ సభ్యులతో కొండపోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఆలయం కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులకు కాంగ్రెస్ నేతలకు అర్చకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని, సబ్బండ వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని చెప్పారు. పునర్జీవన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కమిటీకి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సురేఖ, పొన్నం ప్రభాకర్, మైనంపల్లి హనుమంతరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని పునర్జీవన కమిటీ వల్ల అది నిజమైందని చెప్పారు. కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్ రావు, సీనియర్ నాయకులు యాదగిరి, గోపాల్, తిగుల్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పల ప్రవీణ్ కుమార్, నాయకులు దాసు, స్వామి, రతన్, అనిల్, జానీ, రవి తదితరులు పాల్గొన్నారు.పోలీసుల మధ్య దర్శనంకొండపోచమ్మ పునర్జన కమిటీ సభ్యులు నలుగురు ఆశయ్య, వజ్రమ్మ, నరేష్, ఆగమల్లు పోలీస్ బందోబస్తుల మధ్య అమ్మవారిని దర్శించుకోవడం గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నాడు లేని విధంగా పోలీసుల బందోబస్తు మధ్య దర్శించుకోవడం హాట్ టాపిక్ గా మారింది. గజ్వేల్ కాంగ్రెస్‌లో నెలకొన్న గ్రూప్ రాజకీయాల నేపథ్యంలో ఈ ఘటన జరగడం మరోసారి గజ్వేల్ కాంగ్రెస్ లో వర్గ విభేదాలు బయటపడ్డాయి. బండారి శ్రీకాంత్ రావు చెందిన నలుగురు సభ్యులకు పునర్జీవన కమిటీ సభ్యులుగా అవకాశం రావడం మరో వర్గమైన డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సిరెడ్డి వర్గం నేతలకు అవకాశం రాకపోవడంతో గజ్వేల్ కాంగ్రెస్ లో రోజురోజుకు వర్గ విభేదాలు ఆధిపత్య పోరు కొనసాగుతుందని తెలుస్తుంది. గతంలో 14 మందితో కమిటీని నియమించేవారు. లేదా ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేశారు. కానీ గతంలో ఎన్నాడు లేని విధంగా ఇదే మొదటిసారిగా నలుగురు సభ్యులతో పునర్జీవన కమిటీ నియమించడంతో అటు అమ్మవారి దాతలు, ఇటు అర్చకులు మరోవైపు కాంగ్రెస్ నేతలు కూడా ఇదేం కమిటి అని చర్చించుకోవడం జరిగింది.

## న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

-మొదటిపేజీ తరువాయి

వల్ల వివాదంలో చిక్కుకున్న ఇరువర్గాలకూ ఉపయోగకరంగా ఉంటుంది. అందుకు కృషి చేస్తున్న ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ నిర్వాహకులను అభినందిస్తున్నా. మీడియేషన్, ఆర్బిట్రేషన్‌ను సమన్వయం చేస్తే సమస్యలు, వివాదాలను వీలైనంత వేగంగా పరిష్కరించొచ్చు. %ఐాఐజ% అనేది తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు. దేశం మొత్తానికి ఈ సెంటర్ ఉపయోగపడుతోంది. ఐఏఎంసీని గ్లోబల్ ఇన్వెస్టర్లు, బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే పరిమితం చేయొద్దు. కామన్ మ్యాన్, చిన్న సంస్థలకూ దీని సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. లండన్, సింగపూర్ తర్వాత ఆర్బిట్రేషన్ మ్యాప్‌లో హైదరాబాద్ నగరం ఉండటం గర్వకారణం. ఆర్బిట్రేషన్ సేవలను పేదలకూ అందుబాటులోకి తీసుకురావడంపై మరో సదస్సు నిర్వహించాలని కోరుతున్నా" అని అన్నారు.

## జంపింగ్ జంపాగ్‌లకు బిగ్ రిలీఫ్

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు సూచించింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, 10వ షెడ్యూల్, అసెంబ్లీ 5 ఏళ్ల గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజే ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు కొట్టివేసింది.

బీఆర్ఎస్ తరఫున గెలిచిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ చేరారు. వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి వివేకానంద్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదులను స్పీకర్ ముందుంచాలని, విచారణకు తేదీలు నిర్ణయించి 4 వారాల్లో రిజిస్ట్రీకి సమాచారం ఇవ్వాలని సింగిల్ బెంచ్ సెప్టెంబర్ 9వ తేదీన తీర్పు ఇచ్చింది.

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హై కోర్టు ఇవాళ తీర్పు ప్రకటించింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి టైం బాండ్ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. రీజనబుల్ టైంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది.

ఈ తీర్పును సవాల్ చేస్తూ అసెంబ్లీ కార్యదర్శి సీజే ధర్మాసనంలో అప్పీలు దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్ రావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోపోతే హైకోర్టు జోక్యం చేసుకునే అధికారం ఉంటుందని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు వాదన వినిపించారు. స్పీకర్ స్వయంప్రతిపత్తి కలిగి ఉంటారని ఆయన నిర్ణయం తీసుకోకముందే హైకోర్టు జోక్యం చేసుకోరాదని అసెంబ్లీ కార్యదర్శి తరఫున అడ్వకేట్ జనరల్, పార్టీ మారిన ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ మేరకు ఇరువైపుల న్యాయవాదులు సుప్రీంకోర్టు తీర్పులతో పాటు పలు హైకోర్టులకు సంబంధించిన తీర్పులను ప్రస్తావించారు. ఇరువైపుల ఇది వరకే వాదనలు ముగియడంతో సీజే ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్,నవంబర్ 22 (ప్రజా జ్యోతి)

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం తెలకపల్లిలోని కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక క్రీడా రంగాలలో రాణించి విద్యను అభ్యసిస్తున్న పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.మల్టీపర్పస్ అగ్రికల్చర్ ఆపరేషన్ రంగంలో విద్యార్థులు రోహిత్, తేజ, సాయి, సాత్వికులు ప్రతిభను చాటడం హర్షనీయమని అభినందించారు.ఇక కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కార్తీక్ కుమార్,తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

-మధ్యాహ్న భోజన బాధ్యతలు మాకొద్దు తపస్



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22 (ప్రజా జ్యోతి):

బుధవారం మాగనూరు పాఠశాలలో మధ్యాహ్న భోజన లోపానికి ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం పట్ల తపస్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో జరిగిన నిరసన కార్యక్రమంలో టిపియూఎస్ మండల ప్రధాన కార్యదర్శి కె.రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలా లేదా వంట చేయాలా అనే అయోమయ పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. మాగనూరు ఘటనకు బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మధ్యాహ్న భోజన బాధ్యతల నుండి ఉపాధ్యాయులను పూర్తిగా మినహాయించాలని వారు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లు అమ్మ ఆదర్శ కమిటీకి లేదా అక్షయపాత్రకు అప్పగించి ఉపాధ్యాయులను పూర్తిగా బోధన అంశాలకే వినియోగించుకోవాలని వారు విన్నవించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్, మాధవి,వెంకట్ రాములు, చంద్రకళ, పావని, మహేశ్వరి, ఉపాధ్యాయులు రాజ్ గోపాల్, నర్సిములు, ఆంజనేయులు, రాము, గోపాల్, శంకరయ్య, రాజాంజనేయులు, రాము, నరసింహగౌడ్, రవీందర్, జగదీష్ ,రామాంజనేయులు, రాములు, నరసింహ, వెంకటయ్య, బాల్ రాజ్, ఆదం,వనజ,భారతి,మౌనికతేజ,సౌమ్య,రమ్య,కల్పన,ప్రతిభ,సులోచన, నీలిమ,అనురాధ, వీణ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్22:

పాఠశాలలు,వసతి గృహాలలో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన అల్పాహారం,భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్దగల కస్తూర్బా పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలతో పాటు సింగారం మలుపుదారిలోని దామరగిద్ద బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో వసతి గృహాలకు సరఫరా చేసే బియ్యాన్ని పరిశీలించి, బాగా లేకపోతే తిరిగి పంపించాలని సూచించారు. అల్పాహారం మధ్యాహ్న, రాత్రి భోజనానికి తీసుకువచ్చే గుడ్లు, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాతే వాటిని వంటకు వినియోగించాలని తెలిపారు. వసతి గృహాలలో మెస్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, కేర్ టేకర్లు అల్పాహారం, భోజనాన్ని ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. ఇకపై ప్రతి పాఠశాల, వసతి గృహాలలో అల్పాహారం, భోజనం, పాలు, పండ్లను పరిశీలించేందుకు అక్కడి స్టాఫ్ ను నియమించి, పూర్తి బాధ్యతను వారికి అప్పగించాలన్నారు. ఇప్పటినుంచి ఉపాధ్యాయుల పేర్లతో కూడిన డ్యూటీ చార్ట్ ను తయారుచేసి, మెను బోర్డు మాదిరిగా పాఠశాలలు, వసతిగృహాలలో డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజుకారోజు పర్యవేక్షించాలన్నారు.అలాగే వంట ఏజెన్సీ నిర్వాకులు సైతం పరిశు భ్రతను పాటించాలన్నారు. కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ కొద్దిగా అన్నం తిని నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదని అక్కడి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు.ఎమ్మెల్యే నిధులతో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. మెస్ లో భోజనం చేస్తున్న విద్యార్థులతో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సింగారం వద్ద గల బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ కూడా డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజు ఏ ఏ టీచర్ అల్పాహారం, భోజనాన్ని పరిశీలిస్తారని విషయాన్ని తెలుపుతూ డ్యూటీ చార్ట్ ను పెట్టి, రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఉదయం వచ్చే పాల నుంచి మొదలుకొని రాత్రి భోజనం వరకు ఎవరెవరు భోజనాన్ని పరిశీలిస్తున్నారనే విషయాన్ని ముందుగానే తెలపాలని చెప్పారు. మాగనూర్ లాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ పద్మ నళిని,వసతి గృహాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఇలాంటి సంఘటనలతో రాజకీయం చేయడం సరైనది కాదు





-విద్యార్థుల తల్లిదండ్రులు అధైర్య పడొద్దు..నాణ్యమైన భోజనం అందిస్తాం: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజుల క్రితం 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో ఈరోజు అడిషనల్ కలెక్టర్ బెన్ శాలోమ్ సమక్షంలో ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ,జిల్లా మిడ్ డే మీల్స్ అధికారి పర్యవేక్షణలో నాణ్యతమైన భోజనాన్ని వండి మొదట ఫుడ్ సేఫ్టీ అధికారిని మిడ్ డే మీల్స్ అధికారి తిన్న తరువాత విద్యార్థులకు భోజనం అందించారు,మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట అడిషనల్ కలెక్టర్ బెన్ శాలోమ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మాగనూర్ పాఠశాలలో మొన్న జరిగిన ఘటనకు బాధ్యత వహించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకూడదని రాత్రికి రాత్రే మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి విద్యార్థులను తరలించి మెరుగైన చికిత్స అందించడం జరిగిందని,గతంలో పాఠశాలలో ఇలాంటి సంఘటనలు మూడు సార్లు చోటుచేసుకున్నాయనీ గతంలో సరైన నిర్ణయం తీసుకుంటే ఇలాంటివి పునరావృతమయ్యేవి కాదని, జరిగిన సంఘటనను భూతద్దంలో చూస్తూ ప్రతిపక్షాలు ఇలాంటి ఘటనలపై రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మాగనూర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎవరు కూడా అధైర్య పడొద్దని ఇంత వరకు నియోజకవర్గంలో ముప్పై వరకు పాఠశాలలను పర్యవేక్షించానని,ఘటనకు బాధ్యులపై కఠినమైన చర్యలు చేపడతామన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు నియోజకవర్గంలో ఎక్కడ కూడా పునరావతం కాకుండా విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాలల్లోనే వంటగది, బియ్యం నిల్వచేసే స్టోర్ రూమ్లను అడిషనల్ కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే అధికారులతో కలిసి నాణ్యతమైన బియ్యంతో ఆహారం వండి విద్యార్థులకు సరఫరా చేశామని విద్యార్థులకు నమ్మకం కలిగించేందుకు వారితో కలిసి భోజనం చేశామని కొత్త ఈజెన్సీ ను నియమించమని వారు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బెన్ శాలోమ్,ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ,జిల్లా మిడ్డే మీల్స్ అధికారి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, వాకిటి శ్రీను,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు






**గద్వాల నవంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో మహిళలు,పిల్లలు, దివ్యాంగులు,సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్లు సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులకు రన్నింగ్,ఫుట్ బాల్, క్యారమ్స్,చెస్,ట్రై సైకిల్స్ వంటి క్రీడల పోటీలు నిర్వహించడం జరిగిందని,ఇట్టి ఆటల పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నరసింగ రావు జెండా ఊపి క్రీడలను ప్రారంభించినారు.క్రీడలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వెనుకబాటు తనానికి ఎవరు గురికాకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన ప్రత్యేక స్థానం కల్పిస్తూ,వారిని చైతన్య వంతులు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.వైకల్యం ఉన్న వ్యక్తులు సరికొత్త ఆవిష్కరణలు రికార్డులు సృష్టించగలిగారని ఇంకా సృష్టిస్తున్నారు.కావున వారికి కావాల్సింది మేమున్నాం అనే భరోసా ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి,డివైఎస్ఓ ఆనంద్, దివ్యాంగుల సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్22:**




నారాయణపేట జిల్లాలో ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ,ఎం.ఎస్.ఎం.ఈ.రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన డిసిసి సమావేశానికి చైర్మన్ గా జిల్లా కలెక్టర్, కో కన్వీనర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ వ్యవహరించారు.ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 2024-25 సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసానికి1359.11 కోట్లతో త్రైమాసిక వృద్ధి ఇది వార్షిక ప్రణాళికలో 41.59 శాతం మరియు ఎస్. ఎం .ఈ సెగ్మెంట్ సంబందించి 96.66 కోట్లతో 38 .41 శాతం ప్రగతి,మరియు ప్రాదాన్యత రంగానికి 1211.01 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్ డి. ఎం విజయ్ కుమార్ వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రాదాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఋణ మాఫీ పొందిన రైతులకు ఈ నెలాఖరిలోగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు ఋణ మాఫీ లబ్ది చేకూర్చే విధంగా బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్.బి.ఐ నుంచి బి.పల్లవి, నాబార్డు అధికారి షణ్ముఖ చారి , ఎస్.బి. ఐ.ఏజీఎం అనిల్ కుమార్, జిల్లాలోని అన్ని బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొని వివిధ సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప మాట్లాడుతూ...మహిళా శక్తి పథకం కింద క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు ,సోలోర్ ఎనర్జీ వంటి పథకాలను ప్రోత్స హిస్తున్నామని వారికి బ్యాంకర్లు సహకారం అందించాలని కోరారు. జిఎండిఐసీ మహేష్ మాట్లాడుతూ పి.ఎం. విశ్వకర్మ కింద ట్రైనింగ్ తీసుకున్న లబ్దిదారులకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ తో రైతులలో ఆనందం డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి

**అడ్డాకుల, నవంబర్ 22 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాలలో 5 వందల రూపాయల బోనస్ విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం " ప్రజా జ్యోతి" తో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలులో ధాన్యం సేకరించిన వారంలోపే రైతుల ఖాతాలలో 5 వందల రూపాయల బోనస్ నగదు విడుదల చేసి రైతుల జీవితాలలో వెలుగులు నింపారని గుర్తు చేశారు. బోనస్ ఇవ్వడం లేదని రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు ఏం సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు, సలహాలు ఇవ్వకపోయినా సరే కానీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. రైతుల జీవితాలలో వెలుగులు నింపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డికి మహబూబ్ నగర్ జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# సగర కులస్తులను బీసీ-ఏ లో చేర్చాలి

## -జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు



**నాగర్ కర్నూల్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి)**

సగర కులస్తులను బిసి-డి జాబితా నుండి బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు డిమాండ్ చేసారు. శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన బీసీ కమిషన్ చైర్మన్ బృందానికి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. సంచరజాతులు, భవన నిర్మాణ కార్మికులైన సగరులకు ఇందిరమ్మ ఇళ్లలో రిజర్వేషన్ కల్పించాలని, కాంట్రాక్టర్ పనులకు ఉచిత లైసెన్సులు ఇవ్వాలని, ప్రాజెక్టులు కట్టింది సగరులు కనుక ప్రాజెక్టు పనుల్లో నాన్ టెక్నికల్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వ రంగంలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు శీను, పడకంటి రాజు, సూరంపల్లి సుధాకర్, గుంటి చంద్ర నారాయణ, తిరుపతయ్య వావిలాల సురేష్ పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ కు ఎంపికైన విద్యార్థిని

## - విద్యార్థిని సన్మానించిన ఎమ్మెస్సెన్ స్కూల్ చైర్మన్




**నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

బుధవారం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షల్లో ఎంఎస్ఎన్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి శ్వేత జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. శుక్రవారం అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఎం ఎస్ ఎన్ స్కూల్లో శ్వేత విద్యార్థిని కి స్కూల్ చైర్మన్ తో పాటు కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్ ప్రిన్సిపాల్ వెంకటయ్య ఉపాధ్యాయుల బృందం ప్రశాంత పత్రం అందించి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందంతో పాటు విద్యార్థినీలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

**మెదక్ (ప్రజాజ్యోతి )**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర సర్వేను శుక్రవారం నాడు మెదక్ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుడు లేకుండా ఆన్లైన్ ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలని అన్నారు. డేటా ఎంట్రీ నమోదులు తప్పులు జరుగుతే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవోకార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను వంద శాతం పూర్తి చేయాలి

**- తహసిల్దార్ రామకృష్ణయ్య**



నాగర్ కర్నూల్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం లేకుండా వంద శాతం పకడ్బందీగా చేపట్టాలని తహసిల్దార్ రామకృష్ణయ్య ఎంపీడీవో లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం తిమ్మాజీపేట మండలంలోని పలు గ్రామాలలో సందర్శించి కుటుంబ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు అన్ని గ్రామాలతో కలిపి 95% శాతం సర్వేను నిర్వహించడం జరిగిందన్నారు. మిగతా ఐదు శాతాన్ని కూడా సర్వే చేసి 100 శాతం పూర్తి చేయడానికి ప్రయత్నం చాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసి ఆన్లైన్ నమోదు ప్రక్రియను సజావుగా పూర్తి చేయించాలని,కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పుగా లేకుండా నమోదు చేయాలన్నారు. అదేవిధంగా సర్వే చేస్తున్న సిబ్బంది సమయ పాలన పాటించి మిగతా ఐదు శాతాన్ని కూడా పూర్తి చేయాలని వారు కోరారు.

## గొప్ప మనసు చాటుకున్న జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ

**-పార్లమెంట్ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి**

**- మానవ సేవయే మాధవ సేవ**

**- గ్లోబల్ హాస్పిటల్ లో మహిళకు కంటి ఆపరేషన్**



జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణ టౌన్/( గడి ) మహెల నిరుపేద కుటుంబానికి చెందిన తహేరా బేగం కంటి సమస్యతో బాధపడుతుంది. ఈ విషయాన్ని (మాడ్గి )హర్షద్ పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం. ఉజ్వల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి సహాయంతో మహిళకు హైదరాబాద్ లోని గ్లోబల్ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు అడగ్గానే సహాయం అందించిన సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం. ఉజ్వల్ రెడ్డి కీ పూలమాలలు, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఇలాంటి గొప్ప వ్యక్తులు సమాజానికి అవసరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ ఆయా మండలాల నాయకులు, మరియు యూత్ కాంగ్రెస్ యన్.యస్.యూఐ నాయకులు, తహేరా బేగం కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కళాశాల ఆడిటోరియం కొరకు భూమి పూజ





**-వాటర్ ప్లాంట్ తో పాటు నాలుగు కంప్యూటర్ల వితరణ**

నాగర్ కర్నూల్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ కళాశాలలో పూర్వ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని తో కలిసి శుక్రవారం ఆడిటోరియం కొరకు భూమి పూజ చేశారు. అదేవిధంగా కళాశాలలో విద్యార్థి విద్యార్థినీలు త్రాగునీళ్ల కొరకు ఇబ్బంది కలగకుండా పూర్వ విద్యార్థులు కళాశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని సదుద్దేశంతో ప్రభుత్వ కళాశాలలో నాలుగు కంప్యూటర్లను పూర్వ విద్యార్థులు వితరణ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అయిన అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ జలంధర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ గణపతి రెడ్డి మాట్లాడుతూ తాము చదువుకున్న ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సదుద్దేశంతో ఈరోజు కళాశాలలో ఆడిటోరియం నిర్మించడానికి అందరితో కలిసి భూమి పూజ చేశామన్నారు. గతంలో ఈ కళాశాలలో చదువుకున్నప్పుడు మేము త్రాగునీటి కొరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని తద్వారా ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులైన మేము కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా వాటర్ ప్లాంట్ నిర్మించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో అచ్చంపేట ప్రభుత్వ కళాశాలను ప్రిన్సిపల్ సుహాసిని సూచన మేరకు కళాశాలలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత స్థానానికి ఎదిగే విధంగా పట్టుదలతో తమ గమ్యాన్ని చేరుకోవాలని అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి అకాంక్షించారు. అదేవిధంగా కళాశాలలో చదువుకున్న 50 సంవత్సరాల గతాన్ని పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఇప్పటి విద్యార్థులకు జ్ఞాపకాలను వివరించారు. అంతకుముందు కళాశాలలో పలు అభివృద్ధి పనులతో పాటు కంప్యూటర్ల వితరణకు వచ్చిన పూర్వ విద్యార్థులైన జలంధర్ రెడ్డి గణపతి రెడ్డి వారందరికీ కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు. కళాశాలకు అనేక మౌలిక వసతులు కల్పిస్తున్న వారందరికీ ప్రిన్సిపల్ సువాసిని అభినందనలు తెలిపారు. అదేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సువాసిని డిఐఒ వెంకటరమణ అధ్యాపక బృందం, తిరుపతి రెడ్డి గోవర్ధన్, రేనయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వం మహిళలకు ఒక వరం

**-జిల్లా వైద్యాధికారి కె.వి. స్వ రాజ్యలక్ష్మి**

నాగర్ కర్నూల్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి)



మాతృత్వం మహిళలకు ఒక వరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కెవి స్వరాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదినోత్సవం సందర్భంగా 45 మంది గృహిణిలకు సామూహిక సీమంతం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ గర్భస్థ సమయంలో ప్రసవ సమయంలో ప్రసవానంతరం తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భస్థ సమయంలో టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రతి గర్భిణీ ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవించే విధంగా కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని అన్నారు.అనంతరం దుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేసి కార్తీక మాసం కావడంతో దీపారాధన విశేషాలను ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు హకీమురళీ ప్రధాన,కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలతో పాటు డాక్టర్ కె.వి.రవి కుమార్ నాయక్,బోనాసి ఆలోచన,డాక్టర్ తేజస్విని,డాక్టర్ మేఘనా రెడ్డి,మహిళా కన్వీనర్ మిల్లొడ్డి సువర్ణ, సాయి సభ్యులు పాల్గొన్నారు.

## బీసీల కుల గణన చేపట్టి జనాభా నివృత్తి బహిర్గతం చేయాలి

**-బి సి జేఏసీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి**

నాగర్ కర్నూల్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీల కుల గణన ఆర్థిక, సామాజిక సమగ్ర సర్వే చేస్తున్న సందర్భంగా బీసీల యొక్క పలు సమస్యలపై వినతి చేస్తూ బీసీ కుల గణన చేపట్టి కులాల వారీగా జనాభా నివృత్తి బహిర్గతం చేయాలని శుక్రవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల కమిషనర్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందించారు.బీసీ కుల గణన సర్వే ఆధారంగా జనాభా నివృత్తి ప్రకారం రాజకీయ ఆర్థిక విద్య ఆరోగ్య సామాజిక రంగాలు రిజర్వేషన్లు కల్పించాలని స్థానిక సంస్థల యందు 42 శాతం నుండి 50% వరకు రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు మాదిరిగా బీసీలకు జనాభా ప్రాతిపదికంగా 50 శాతానికి ఉద్యోగ రంగంలో రిజర్వేషన్లు పెంచి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.బీసీ కుల వృత్తుల వారిగా వ్యక్తిగత రుణాలు ఎలాంటి పూచికత్తు లేకుండా అందించాలని, ప్రైవేట్ కంపెనీల యందు 25 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరరంద్ చారి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సదువట్ల తిరుపతయ్య లు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను రద్దు చేయాలని భాజపా కుట్ర

**– 26న జిల్లా,మండల కేంద్రాలలో నిరసనలు**
**– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం**

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం అన్నారు.శుక్రవారం నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ సంపద పూర్తిగా తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. జాతీయ సహజ వనరుల ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తెగనామ్ము కొంటుంది. డీజిల్, పెట్రోల్,వంట గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తుంది. పార్లమెంట్ లో మూడు రైతంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించినప్పటికీ రైతంగ, కార్మిక, వ్యవసాయ కార్మికుల సమరశీల సుధీర్ఘ ఉద్యమాలతో ఆ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపశ మహరి ంచుకున్నదని గుర్తుచేసారు. అయినా 2016లో నరేంద్రమోదీ పార్లమెంట్ లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదాన్నారు. కార్మికులు అనేక ఉద్యమాలు చేసి సాధించి తెచ్చుకున్న



కార్మిక చట్టాలను రద్దు చేయాలనీ ప్రభుత్వం కుట్ర పనుతుందన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికులందరికి కనీస వేతనాలు 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజా, కార్మిక, వ్యవసాయ కార్మికుల కోసం నవంబర్ 26న దేశ వ్యాప్తంగా నిర్వహించే నిరసనలలో పెద్ద ఎత్తున్న పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు అన్నపూర్ణ, నాయకులు రమేష్, అశోక్, మాధవి, రాజేందర్, వసంత, రుక్మీ, పుష్ప, నాగరాణి, శూఖుర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలి






**–శిక్షణ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ), 22 నవంబర్–2024

ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పోవాలని, గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విద్య పునాది గట్టిగా ఉంటే ముందు స్థాయి తరగతులలో ఉద్యోగార్థనలో సమర్థురాలుగా వారి ఎంచుకున్న రంగంలో నిష్ణాతులవుతారన్నారు. ప్రతి టీచరు క్రియేటివ్ గా ఆలోచించి పిల్లలకు వివిధ సబ్జెక్టులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు. ఇందుకోసం గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చామని ఈరోజు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం యొక్క సారాంశం ను అర్థమయ్యే రీతిలో బట్టి యుజన్లో కాకుండా శాస్త్రవేత్తలు కనుగొన్న సూత్రాలను ఉద్దేశించి గ్రౌండ్ లెవెల్ లో వారితో చేయించాలన్నారు. తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకుని రాబోవు రోజుల్లో శాస్త్రీయ దృక్పథం కలిగిన , విజ్ఞానం విద్యార్థులుగా తయారవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మార్కులతోనే సరిపెట్టు కోకుండా నైపుణ్యాలతో కలిగిన విద్యను అందించాలని చెప్పారు.గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని 20 అంశాలతో రూపొందించామని చెప్పారు. అనేక అంశాలు విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఇది విద్య, పుస్తకాలు మరియు పాఠ్యాంశాల గురించి మాత్రమే కాదు. కానీ, విద్య యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో అనేక అంశాలు పరిగణలోకి వస్తాయని చెప్పారు.సైద్ధాంతిక మరియు పాఠ్యాంశాల ఆధారిత విద్య కాకుండా, అనేక అంశాలు విద్యార్థి యొక్క మొత్తం వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడ తాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

రేగోడ్ (ప్రజాజ్యోతి ):

ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడం లక్ష్యంగా దాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయికోడ్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును మనూరు మండలం బోరంచ గ్రామంలో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా 18 ఏళ్ళ వయసు నుండి 70 ఏళ్ల వయసు మధ్యలో ఉన్న వాళ్ళు ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ భూమయ్య అన్నారు. శుక్రవారం ఉదయం మనూరు మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు



చేశారు. 436 రూపాయలు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, 20 రూపాయలతో ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన ప్రతి ఏటా బ్యాంకులో రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. భీమా పేదల ఇంటికి ధీమా అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పాల్, అసోసియేట్ విఠల్, ఏపీజీబీ బ్యాంక్ మిత్ర సైదామ్మద్, ఎస్బిఐ బ్యాంకు మిత్రలు, పూర్ణ చందర్, మహమ్మద్ సమీ యువకులు ప్రవీణ్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పూజలు



జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

విశేష కార్తీక మాసాన్ని పురస్క రించుకొని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ నందు మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘున ందన్ రావు దర్శించి ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచా మృత విశేష పూజలు నిర్వ హించారు. ఆలయ ముఖ ద్వారం నుండి ఆశ్రమ వేద పాఠశాల విద్యార్థులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అదే విధంగా ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ మరియు మహంత్ డాక్టర్ సిద్ధేశ్వరా నందగిరి మహారాజ్ శాలువా కప్పి ఆశీర్వదించడం జరిగింది. అదే విధంగా జహీరాబాద్ పట్టణంలో దత్తగిరి ఆశ్రమం సహస్ర నాగదేవత ఆలయంలో ఆశ్లేష నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి నరేన్ దేశ్పాండే మొగుడంపల్లి శ్రీనివాస్ గౌడ్ గారు సుధీర్ బండారి ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్త విశ్వనాథ్ స్వామి బంటు విశ్వనాథ్ కర్మం నాగేందర్ వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల కు బిజెపి శ్రేణులు సన్నద్ధంగా ఉండాలి..

**–నారాయణఖేడ్ నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వ నమోదు ఇన్చార్జి రవిశంకర్..**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బూత్ స్థాయి వరకు బిజెపి నాయకులు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ రవిశంకర్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ తో పాటు పలువురికి క్రియాశీల సభ్యత్వ పత్రాలను ఆయన అందజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.. బూత్ స్థాయి వరకు కార్యకర్తలు బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించడంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రజినీకాంత్... పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్.. నాయకులు కృష్ణ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా గ్రంధాలయల సంస్థ చైర్మన్ కు ఘన సన్మానం!

**- శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు!!**



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 22**

శివ్వంపేట మండల కాంగ్రెస్ నాయకులు ఈసారపు శ్రీనివాస్ గౌడ్, కాముని నాగేష్ మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం నాడు గండి మైసమ్మ లోని దేవాలయంలో కలిసి ఘనంగా శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసారపు శివశంకర్ గౌడ్, కంచన్పల్లి నవీన్ కుమార్ గౌడ్, కొత్తపల్లి పవన్ కుమార్ గౌడ్, కురిచేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**-మాజి జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 22**

శివ్వంపేట మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ పుల్లేర యాదగిరి మరణించిన జరిగింది, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసిన మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,తన సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం గ్రామస్తుల చే అందజేయించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల రఘు గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య,మాజీ ఉప సర్పంచ్ నిమ్మల నరసింహులు, పెద్ద కృష్ణ, కర్ర సాయిలు, నిమ్మల కిష్టయ్య, నర్రా అశోక్, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.

## సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు

**- ప్రేయర్ సమయానికి ఇద్దరు ముగ్గురు టీచర్లతో మామ**

**- విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆందోళన**

**జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝూరాసంగం మండల్ పరిధిలోని కుప్పానగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు, శుక్రవారం ఉదయం ప్రేయర్ సమయానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేవలం ముగ్గురు ఉపాధ్యాయులే పాల్గొన్నారు. ప్రైమరీ పాఠశాలలో ప్రేయర్ సమయానికి కేవలం ఇద్దరూ ఉపాధ్యాయులే పాల్గొనడం పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చస్తున్నారు. వారి సొంత పనులు పూర్తి చేసుకున్నకే ప్రభుత్వ పాఠశాలకు టైం ఇస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకో వాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పేదింటి ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఒక వరం లాంటిది





**-కోటి 68 లక్షల చెక్కులు పంపిణి**

**-మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తా**

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్ చిన్న శంకరం పేట్ (ప్రజాజ్యోతి ):**

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు శుక్రవారం శంకరంపేట ఆర్ మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా శంకరంపేట ఆర్ మండలంలో కోటి 60 లక్షల రూపాయల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి సంబంధించి చెక్కులు పంపిణీ చేశామన్నారు , అలాగే సీఎంఆర్ఎఫ్ 6 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసే ప్రభుత్వం అని చెప్పారు . జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో ఈరోజు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి బాడీ త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, రాజిరెడ్డి ,గంగా నరేందర్, రమేష్ గౌడ్ ,జీవన్, బిక్షపతి, రాజశేఖర్ ,శ్రీనివాస్ ,పిఏసిఎస్ చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభకు విరివిగా విరాళాలు ఇవ్వండి

**- రాష్ట్ర మహా సభలకు ఇంటింటికి సీపిఎం తో విరాళాల సేకరణ**

**జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )**




ప్రజా పోరాటాల సారథి సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఈ రోజు జహీరాబాద్ పట్టణంలో ఇంటింటికి సిపిఎం పేరుతో విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు ఎస్. మహిపాల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం ఈ మూడు సంవత్సరాలలో నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించేందుకు జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో మొదటిసారిగా జరుగుతున్నాయని, ఈ మహాసభల బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజన్ హాజరవు తున్నారని, రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు కార్మికులు అన్ని తరగతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. మహాసభల జయప్రదనికి ప్రజానీకం విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమొద్దిన్ , ముత్తబీర్, దుర్గా ప్రసాద్, నరేష్ మల్లేశ్, మహేశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

**-ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమా భార్గవి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 22**



శివ్వంపేట మండలం తాళ్లగడ్డ తండా అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు,అన్నప్రాసన నిర్వహించారు,గర్భిణీలు,పిల్లల ఆరోగ్యం కోసం అదనపు పోషకాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ హేమ భార్గవి అన్నారు.శుక్రవారం మండలంలోని తాళ్లగడ్డ తండా అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించగా సీడీపీఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీడీపీఓ హేమ భార్గవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెల రెండు చొప్పున సామాజిక వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గర్భిణులు, బాలింతలు,పిల్లల ఆరోగ్యం కోసం అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషకాహారం పాలు,కోడిగుడ్లు,బాలామృతం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహారంతోనే తల్లి,బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని తెలిపారు.మహిళల్లో రక్త హీనత నివారణ కోసం పాలు,ఆకుకూరలు,కోడిగుడ్లు తినాలన్నారు.ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అదనంగా బాలామృతం తినిపించాలని తెలిపారు. ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని పంపిణీ చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ సంతోష,అంగన్వాడి టీచర్,లబ్ధిదారులు తాండవాసులు పాల్గొన్నారు.

# శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో బిజెపి ఎంపీ రఘునందన్ ప్రత్యేక పూజలు

జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో విశేష కార్తీక శుక్రవారం సందర్భంగా భాజపా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ అర్చకులు అధికారులు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతోఘనంగాస్వాగతం పలికారు.అనంతరం గర్భాలయంలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారి దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట జిల్లా భాజపా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు బంటు విశ్వనాథ్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



# దసరా ఉత్సవాల్లో..మెదక్ ఎమ్మెల్యే





పాపన్నపేట,నవంబర్ 22(ప్రజాజ్యోతి):

గిరిజనుల దసరా ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. మండల పరిధి లోని మొదల కుంట తండాకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన ఉత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. తండాలోని ఆలయంలో జగదాంబ మాతను, సేవాలాల్ మహారాజ్ ను ఎమ్మెల్యే దర్శించు కున్నారు. అనంతరం శంకర్ నాయక్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు ప్రశాంత్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, గౌస్, ఆబేద్ హుస్సేన్, లక్ష్మణ్, విట్టల్, రాజు నాయక్, గిరిజన సోదరులు తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

బషీరాబాద్ నవంబర్ 22 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో శుక్రవారం రోజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ రైతులకు వడ్లు కొనుగోలులో ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని, వడ్లకు తాడిపత్రిలు సరిపోయేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు, రైతులతో నేరుగా మాట్లాడడం జరిగిందని ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని సూచించారు.దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తున్నారా సన్నాయి చేస్తున్నారా అని అన్నారు, వడ్లతూకంలో ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని సూచించారు, వడ్ల తేమను పర్సంటేజ్ చూసే మిషన్ పరిశీలించడం జరిగింది, రైతులకు డబ్బులు వారి ఖాతాలో వెంటనే పడేటట్లు ఏర్పాట్లు చేయాలని, వడ్లు నింపడానికి సరిపడే బస్తాలు రైతులకు ఏర్పాటు చేయాలని ఐకెపి మండల అధ్యక్షులకు, సీసీకి ఐకెపి అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేష్, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది,ఐకెపి అధికారులు పద్మారావు వారి సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఎనర్జీ ఎస్ అధికారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.



# 2 లక్షల బీమా అందజేసిన ఎస్ బి ఐ లైఫ్

కొడంగల్ నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :

వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం చిట్లపల్లి - ఖజా హైమాదు పల్లిలో గ్రామంలో ఎస్బిఐ లైఫ్ నందు బోయ కమలమ్మ w/o వెంకటయ్య గత రెండు సంవత్సరాల క్రితం ఎస్బిఐ లైఫ్ లో సంవత్సరానికి 5000 రూపాయల ప్రీమియం కట్టడం జరిగింది,గత మాసంలో గుండెపోటుతో మరణించడం వల్ల ఎస్బిఐ లైఫ్ వికారాబాద్ బ్రాంచ్ 2 లక్షల రూపాయలు భీమా డబ్బులు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది, కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ రమేష్ బాబు, బిజినెస్ మేనేజర్ దేవరి సతీష్, లైఫ్ మిత్ర చంద్రకళ, LM సుదర్శన్ రెడ్డి , కందూరి శ్రీనివాస్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు , ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి Transmitted బీమా భద్రత అవసరమని ప్రజలందరూ బీమా సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

## -జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్



నారాయణఖేడ్( ప్రజా జ్యోతి న్యూస్ ):

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని ప్రత్యేక సద్వినిగం చేసుకోవాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ అన్నారు. సిర్గాపూర్ మండల్ పెద్ద ముబారక్ పూర్ గ్రామానికి చెందిన మొండి రాములు కూతురు మొండి భవాని కిడ్నీ వాపు రావడం తో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుండి మంజూరైనా ఒక్క లక్ష రూపాయల చెక్కను ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల పాలిట సీఎం సహాయనిది ఫండ్ వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నేత సాగర్ సెట్కర్ , తదితరులు పాల్గొన్నారు.

# తప్పులకు ఆస్కారం ఉండొద్దు ఆర్డిఓ మైపాల్



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

డేటా ఎంట్రీ విషయంలో తప్పులకు ఆస్కారం ఉండకూడదని నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ అన్నారు.శుక్రవారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులగణన సర్వే డేటా ఎంట్రీని ఆయన పరిశీలించారు.ఆన్లైన్ నమోదులో ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండకుండా డేటాఎంట్రీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మధులత అధికార సిబ్బంది ఉన్నారు.

# కేజీబీవీ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ

## విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన ఎంఈఓ బుచ్చనాయక్

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 22



శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో గల కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ బుచ్చ నాయక్, శు క్రవారం నాడు కేజీబీవీ లోని వంట గది, స్టోర్ రూమ్, రైస్, వెజిటేబుల్స్ పరిశీలించి మధ్యాహ్నం భోజనం పిల్లలతో పాటు కూర్చొని తిన్నారు. భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు, పదవ తరగతి విద్యార్థిలతో మాట్లాడుతూ 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు, అనంతరం విద్యార్థులకు సైన్స్ క్లాస్ తీసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ మంజుల,పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు

## పేద, మధ్యతరగతి ప్రజలందరికీ ఉచితంగా విద్య,భూమి, ఇల్లు వీటన్నిటిని ప్రభుత్వం వెంటనే అందించాలి

**– ధర్మసమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మ్యాతరి మహేందర్ మహారాజ్**




**జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )**

కోహిర్ మండల అధ్యక్షులు ధన్రాజ్ మహారాజ్ శుక్రవారం రోజున ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జహీరాబాద్ మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు. పేద మధ్య తరగతి వర్గాలైన బిసి/ఎస్సి/ఎస్టి ఈబిసి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదన. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్ (1) ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు న్యాయ మైన ఉచిత విద్యను అందించాలి. (2) ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యము అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలి. ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలి. (3) ప్రజలందరికీ చేసుకోవ డానికి వారి వారి అర్హతను బట్టి ఉపాధిని అందించాలి చేతి నిండా గౌరవ ప్రదమైన పనిని కల్పించాలి (4) అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒకఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి. (5)అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎంపీ సురేష్ షెట్కార్



**సిర్గాపూర్ నవంబర్ 22(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పెద్ద ముబారక్ పూర్ గ్రామానికి చెందిన మొండి రాములు కూతురు మొండి భవాని కిడ్నీ వాపు రావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ సీఎం సహాయనిది నుండి మంజూరైనా ఒక లక్ష చెక్కను ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అందించారు.

## విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం..

**నారాయణఖేడ్ (ప్రజాజ్యోతి):**

విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన నారాయణఖేడ్ మండలంలో జగనాథ్పూర్ లో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉంది. నారాయణఖేడ్ మండలం జగనాథ్పూర్ గ్రామానికి చెందిన నాట్కరి అనుశమ్మ శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. ఎవరు ఇంట్లో లేని సమయంలో ప్రాణమాపాయం తప్పింది. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో గ్రామస్తులు మంటలు ఆరుపారు. ఇంట్లో జొన్నలు, బియ్యం నిత్యవసర వస్తువులు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అనుసమ్మ రోజు కూలి పని చేసేవారని ఒక్కడితో డొక్కాడని బతుకు జీవితం ఎలాంటి ఆధారం లేకపోవడంతో ఇల్లు కాలిపోవడంతో ప్రభుత్వం అనుషమ్మకు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అధికారులు సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలి





**– పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా పనిచేయండి**

**– వసతి గృహాలలో సన్న బియ్యంతో భోజనం అందించాలి**

**– వారంలో 3సార్లు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి**

**– ధరణి పెండింగ్ సమస్యలు పారదర్శకంగా పరిష్కరించాలి**

**– వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 22(ప్రజా జ్యోతి):**

అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ధరణి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, పాఠశాల తనిఖీలు తదితర అంశాలపై తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే పథకాలను అమలు పరచాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించే క్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలలో ఖచ్చితంగా సన్న బియ్యాన్ని అందించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారానికి 3 సమయాల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భవణాల్లోని మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సర్వే నిర్వహించిన అనంతరం ఫారాలను తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయాలకు అందించేందుకు ఎన్యుమరేటర్లకు సూచించాలని తెలిపారు. వైద్య అదికారులు, సిబ్బంది పాఠశాలను, వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ధరణి పెండింగ్ సమస్యలు పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను సందర్శించి టార్పిలీన్, గోనె సంచుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్డిఓ శ్రీనివాస్ డిఇఓ రేణుకా దేవి, సిపిఓ అశోక్, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫార్మ కంపెని పేరుతో బలవంతపు భూ సేకరణ చేస్తే ఊరుకునేది లేదు

**-మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులపై మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం**

**-అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలి**

**-లగచర్ల రైతుల కుటుంబాలను పరామర్శించిన ఐద్వా రాష్ట్ర బృందం**

**-ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి**



**కొడంగల్ నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్:**

ఫార్మా కంపెనీ పేరుతో బలవంతపు భూసేకరణ చేస్తే ఊరుకునేది లేదని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులపై మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లు లక్షలు అన్నారు. లగ చర్ల, రోటి బండ తండా, పులిచర్ల కుంట తండా లలో ఐద్వ బృందం పర్యటించి అక్కడి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబాలను పరామర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రాణాలు పోయినా మా భూములు ఇవ్వమని చెబుతున్న ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేసి భూములు తీసుకోవాలని ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వ ధమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఫార్మా కంపెనీ పేరుతో ప్రభుత్వం ఎకరాల భూమికి సేకరిస్తుందని భూమిని నమ్ముకుని బతుకుతున్న ప్రజలు ఎక్కడికి పోవాలన్నారు. కలెక్టర్ పై దాడి చేశారని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అధికారులపై దాడి చేశారని రాత్రి సమయాలలో కరెంటు తీసి, ఇంటర్నెట్ తొలగించి తలుపులు పగలగొట్టి మహిళలను తాకరాని చోట తాకుతూ మగవాళ్లను అరెస్టు చేసి కేసులు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం భూములు తీసుకోదల్చుకుంటే గ్రామ సభలు నిర్వహించి వారి ఒప్పందం ప్రకారం తీసుకోవాలని భయభ్రాంతులకు గురి చేసి లాక్కోవాలని చూడడం సరికాదన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల సొంత భూమి అయితే 80 శాతం, ప్రభుత్వ భూమి అయితే 70 శాతం రైతులు ఒప్పుకుంటే కంపెనీ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం కావాలి కానీ ఇక్కడ రైతులు మాత్రం ప్రాణాలు పోయిన భూములు ఇవ్వమంటున్నా బలవంతంగా తీసుకోవాలని ప్రయత్నించడం సరికాదన్నారు. ఈ ప్రాంతం నుండి ముఖ్యమంత్రి అయితే మా బతుకులు మారుతాయని ఓట్లు వేసి గెలిపిస్తే మా బతుకులనే బుగ్గిపాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా భూములు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తాతల నుండి అదే భూములను నమ్ముకుని బతుకుతున్న మా భూములు తీసుకోవాలని చూడడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతులు భూములు ఇవ్వమని చెబుతుంటే అక్కడ రైతులు కాదు ఇతర వ్యక్తులు గొడవ చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భూములు తొండలు గుడ్లు పెట్టవని అంటున్నారని రెండు పంటలు పండే భూములు ఉన్నాయన్నారు. ఇక్కడి ప్రజల జీవనాధారం భూమెఅని అదే భూమి గుంజుకుంటే వారి బతుకు ఏమిటని ప్రశ్నించారు, ఫార్మా కంపెనీ పెట్టడంతో వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం ఏర్పడుతుందని పంటలు కూడా పండవన్నారు, అరెస్టు చేసి జైళ్ళలో పెట్టిన వారిని విడుదల చేసి వారిపై కేసులు కొట్టివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీ కోసం రైతుల నుండి భూములు తీసుకునే ఆలోచనను విరమించినట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఫార్మా కంపెనీ రద్దయ్యే వరకు రైతులకు ఐద్వా సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఆశలత. జిల్లా కార్యదర్శి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం






**-ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్**

**బషీరాబాద్ నవంబర్ 22 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్ గా శ్రీలత, డీఈవోగా ఐశ్వర్య, ఎంఈఓ వైష్ణవ రెడ్డి, జిహెచ్ఎం గా భావన, టీచరుగా అక్షయ, జిహెచ్ఎం గా గీతాబాయి, పిడి భావన, టీచర్ ఆర్తి, పీడీ సౌజన్య, పిడి భావన, టీచర్ భావన, చిన్నారులు వేషాధారణలతో పాఠశాలను ఒక పండుగ వాతావరణం కల్పించారు. వారి బోధన అధికారుల బాధ్యతలు చక్కగా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంలో విద్యార్థులు మాట్లాడుతూ ఇంతటి చక్కటి అవకాశాన్ని కల్పించిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీపీ కరుణా అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్య అనేది ప్రతి మనిషికి ఒక గొప్ప ఆయుధం దాన్ని మనం ఎలా మార్చుకుంటే అలా మనల్ని మన జీవితాన్ని తయారు చేస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి దేశానికి రాష్ట్రానికి పుట్టి పెరిగిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని చదువులో రాణించాలంటే కృషితో పట్టుదలతో చదవాలని అన్నారు మంచిగా చదువుకొని గురువుల తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు పదవ తరగతిలో మంచి మార్కులతో పాస్ అవ్వాలని సూచించారు. ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు (జిహెచ్ఎం) హిరియానాయక్ మాట్లాడుతూ విద్య గొప్పతనం గురించి చెబుతూ ఈరోజు పిల్లలు ఉపాధ్యాయులైనటువంటి వేల చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు నేటి బాలలే రేపటి పౌరులని ఇదే పిల్లలు రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా కలెక్టర్లుగా తయారుచేసి నవ సమాజ నిర్మాణానికి వారిని పంపే గురుతర బాధ్యత ఒక ఉపాధ్యాయునిపైనే ఉంటుందని అన్నారు. అలాంటి వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణి, విజయలక్ష్మి, కవిత, లక్ష్మీబాయి, అంజు మ్, స్వరూప, జమున, నాగజ్యోతి, సునీత, తులసి, తిరుపతి రెడ్డి, మాణిక్, గంగయ్య, మణికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ శ్రీనివాస్ తో కలిసిన బీఎంపీ పార్టీ నాయకులు



**పరిగి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):**

పరిగి సిఐగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ పరిగి డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వారిని డిఎస్పీ ఆఫీస్ లో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించి డీఎస్పీ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, రాజన్న, ఆనంద్ నాయక్, శంకర్ నాయక్, బాలకృష్ణ నాయక్, పెద్ది రాజు, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**యాలాల్ నవంబర్ 22 ప్రజా జ్యోతి**

యాలాల మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను, వరి కొనుగోలు కేంద్రాలను జైంట్ కలెక్టర్ లింగయ్య నాయక్, సబ్ కలెక్టర్ గౌరీ శంకర్ ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అగనూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకా నిర్వహణపై ఉపాధ్యాయులను, వంట సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. చెన్నారం అక్కంపల్లి గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్ ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలులో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు పూర్తిగా సహకరిస్తున్నారా అని రైతులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంజయ్య మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఈశ్వర్**

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**




బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఓం ప్రకాష్ గారి అధ్యక్షతన జరిగిన సిద్దిపేట పట్టణంలో జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఈశ్వర్ విశిష్ట అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూ మహనీయుల పూలే అంబేడ్కర్ కాన్సిరాం ఐడియాలజిని ప్రతి ఇంటికి చేరవేస్తూ స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి దేగల వెంకటేశ్వర్లు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ఆ ప్రధాన కార్యదర్శి ఇనగందుల శంకర్ జిల్లా కార్యదర్శి కొండల్లో నరేష్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు రమేష్, అసెంబ్లీ ఇన్చార్జ్ పంగబాబు, గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు కానుగుల రమణాకర్, హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు, కనక ప్రసాద్, సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్, నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు కర్రె హరికిరణ్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు గోపాలపురం ప్రసాద్ బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన కొండపోచమ్మ వారోత్సవాలు

**-కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం**

**జగదేవపూర్:నవంబర్22(ప్రజాజ్యోతి)**



సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి 23వ వార్షికోత్సవాలు శుక్రవారం ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆలయం వద్ద వేద మంత్రోచ్ఛారణల మధ్య శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ, సేవ తీయుట వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి వార్షికోత్సవలను పురస్కరించుకొని చివరి రోజు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ లు హన్మంత రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రజీత రమేష్, యాదవ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రవికుమార్, సినియర్ అసిస్టెంట్ మహేందర్ రెడ్డి, కనకయ్య, హరిబాబు, గోవర్ధన్, లక్ష్మణ్, యాదగిరి, తిరుపతి, ఐలయ్య, కనకయ్య ఉన్నారు.

# గ్రూప్-2 పరీక్షలో పాల్గొనే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత మాక్ టెస్టులు

**- మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే.హనుమంతరావు**

**వికారాబాద్ ప్రతినిధి, 22(ప్రజా జ్యోతి):**

తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రూప్-2 పరీక్షల్లో పాల్గొనే మైనారిటీ అభ్యర్థుల (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సి, బౌద్ధులు) కొరకు రెండు ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ లను నిర్వహించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. హనుమంతరావు తెలిపారు. డిసెంబర్ 2,3వ తేదీన అదేవిధంగా డిసెంబర్ 9,10 తేదీలలో ఉదయం, మధ్యానం ఆఫ్ లైన్ మాక్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అర్హత, ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 29 వ తేదీ లోపు వికారాబాద్ లోని కలెక్టర్ ఆఫీసు నందు గల మైనారిటీ కార్యాలయం, రెండవ అంతస్తు, ఎస్-17 నందు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి తెలిపారు. ఇతర వివరముల కొరకు మొబైల్ నెం: 9912740115 నందు సంప్రదించాలని సూచించారు.

## బీసీల సమస్యలపై వినతి పత్రం అందజేత




కొడంగల్ నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :

శుక్రవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బీసీల సమస్యలపై జరిగిన సమావేశంలో కొడంగల్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నే బసవరాజు యాదవ్ పాల్గొని బీసీల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.

## జై భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షునిగా నలుమాల నవిన్ కుమార్



సిద్దిపేట ప్రజాజ్యోతి :

జిల్లా కేంద్రంలో జై భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు ఆసాది పురుషోత్తం, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, నంగునూరు మండలం జై భీమ్ సైనిక్ దల్ అధ్యక్షునిగా నలుమాల నవిన్ కుమార్ కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నలుమాల నవిన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జై భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షులుగా నియమించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ప్రధాన కార్యదర్శులు వెన్న రాజు, బుట్టి సత్యనారాయణ. రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు రాష్ట్ర కో. ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి. జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య మరియు మాల మహానాడు పాల్గొన్నారు.

## అనుమతి లేని హాస్పిటల్ సీజ్

సిద్దిపేట ప్రజాజ్యోతి :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. పల్వన్ కుమార్ ఆదేశాల మేరకు,డా . ఆనంద్ , ,డాక్టర్ శ్రీనివాస్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రేవతి, తో కలిసి, సిద్దిపేట జిల్లాలోని విజయ హెూమియో క్లినిక్ సీజ్ చేశారు భరత్ నగర్ లో నిర్వహిస్తున్న హెూమియో క్లినిక్ తనిఖీ సందర్భంలో, రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిర్వహించడం, ఆసుపత్రికి సంబంధించిన ఎటువంటి సర్టిఫికెట్లు లేకపోవడం, రిజిస్టర్ల నిర్వహణ లేకపోవడం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 అనుసరించి, రూల్స్ విరుద్ధంగా నిర్వహించినందుకు వైద్యులు సీట్ చేయడం జరిగింది. కొత్తగా హాస్పిటల్ నిర్వహించేందుకు యాజమాన్యం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం తగిన పత్రాలను సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, రిజిస్ట్రేషన్ గడువు పూర్తయిన ఆసుపత్రుల యజమాన్యాలు రెన్యూవల్ చేసుకోవాలని, DMHO తెలిపారు. ఆనంద్ ,డాక్టర్ అరుణ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ , Dy.DMHO లుడాక్టర్ శ్రీనివాస్ , డాక్టర్ రేవతి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ మాల యువజన సంఘం స్థలంను ఎవరైనా కబ్జా చూస్తే ఊరుకోం

సిద్దిపేట ప్రజాజ్యోతి

హైదరాబాదులో డిసెంబర్ 1న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో సింహ గర్జన బహిరంగ సభ ఏర్పాటు విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు 1000 కిలోమీటర్ల మాల మహానాడు పాదయాత్ర చేపట్టినట్లు ఆయన అన్నారు. అలాగే సిద్దిపేటలోని అంబేద్కర్ మాల యువజన సంఘం స్థలంను ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే ఊరుకోమని, రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ స్థలం జోలికి ఎవరు రావద్దని, వెంటనే రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని తెలిపారు. అనంతరం 30వ రోజు పాదయాత్ర ను సిద్దిపేట పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాదయాత్ర కొనసాగింది. ఈ యాత్ర సిద్దిపేట నుండి దుబ్బాక మీదుగా వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి, ఎలుక దేవన్న యాగం శ్రీరాములు, బుట్టి సత్యనారాయణ, సుధాకర్, మేడే అంజయ్య, మాల సదర్ సంఘం అధ్యక్షులు ఎర్ర పురుషోత్తం కార్యదర్శి వెంకటస్వామి, మాల సదర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

-సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి..

తొగుట నవంబర్22 (ప్రజా జ్యోతి):

తొగుట మండలములోని కాన్గల్,లింగంపేట గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల సంక్షేమ ధ్యేయంగా బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ముందుకు సాగారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎంతగానో మేలు చేశారన్నారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గతంలో రైతులు ధాన్యాన్ని సిద్దిపేట మార్కెట్ యార్డుకు తరలించి దాదాపుగా పది పదిహేను రోజులుగా రైతులందరూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటవక ముందు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొనేరని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు.లాభాలు ఉన్నప్పుడు మాత్రమే ప్రైవేటు వ్యాపారులు రైతుల నుండి ధాన్యాన్ని విక్రయిస్తారని రైతులందరూ గమనించాలన్నారు.లాభంతో సంబంధం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు 50 లారీల ద్వారా 400 మంది రైతుల నుండి 15,294 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమరయ్య, సొసైటీ డైరెక్టర్ శ్రీధర్,సీఈఓ గంగారెడ్డి,ఉప్పరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్ భారత రాజకీయాలపై శిక్షణ తరగతులు

- పూలే-అంబేద్కర్ సెంటర్ ఫర్ పిలసాఫికల్ అండ్ ఇంగ్లీష్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలబోయిన సుదర్శన్

రాయపోల్ నవంబర్ 22 ప్రజా జ్యోతి

భవిష్యత్ భారత రాజకీయాలపై నాలుగు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పూలే-అంబేద్కర్ సెంటర్ ఫర్ పిలసాఫికల్ అండ్ ఇంగ్లీష్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సుదర్శన్ బాలబోయిన తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కేంద్రంలో డిసెంబర్ 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి, 20 నుంచి 45 ఏండ్ల మధ్య వయస్సు అన్నివర్గాల వారు దరఖాస్తులు చేయవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దరఖాస్తులను ఈనెల 24 వరకు askes2022@gmail.comకు పంపాలని సూచించారు. ఇందుకు కనీస విద్యార్హత డిగ్రీ ఉండాలని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తలకు, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ ఆర్గనైజేషన్లలో పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. కేవలం రూ. 150 మాత్రమే చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి నాలుగు రోజులపాటు ఉచిత భోజనం, వసతి కూడా కల్పిస్తారని వెల్లడించారు.



# ఎస్సీ వర్గీకరణ చేయడం సరికాదు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :



సామాజిక న్యాయానికి ఆర్థికపరమైన వర్గీకరణ అంశం రాజ్యాధికారానికి విరుద్ధమని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి పాదయాత్ర చేరుకుంది. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మిరుదొడ్డి, అక్బర్ పేట భొంపల్లి మండలాల మాల మహానాడు నాయకులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం నుంచి ప్రారంభమైన మాల మహానాడు యాత్ర మిరుదొడ్డి మండలం ధర్మారానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల పట్ల రాజకీయ నాయకులు చిన్నచూపు చూస్తూ రాజకీయంగా ఎదురకుండా చూస్తున్నారని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ మోదీ కి తొత్తుగా ఉంటూ ఎస్సీ వర్గీకరణ చేయడానికి చేస్తున్న కుట్ర అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తే దళితులకుఅని తెలిపారు.మాల మాదిగలు కలిసి ఉంటే కలదు సుఖం అనే ఉద్దేశంతో మాలా మాదిగలు అందరూ కలిసి ఉండాలని చెబుతూ ఉంటే కొంతమంది స్వార్థ రాజకీయం కోసం ఎస్సీ వర్గీకరణ చేయాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితులంతా ఏకం కావాలని అన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు దెబ్బకొట్టేలా న్యాయవ్యవస్థలు కూడా రాజకీయ ప్రభ ప్రభావితం కావడం దురదృష్టకరమన్నారు. మనువాద వారసులు దళితులను విభజించే వారిగా రాజ్యాంగం నుండి దూరం చేయడం వల్ల అగ్రకుల ఆధిపత్యాన్ని కొనసాగించవచ్చని దళితులను కేవలం ఓట్లు బ్యాంకు కోసమేవరినీ కుట్రలు చేస్తున్నారని అన్నారు. దళితుల పట్ల చిచ్చు పెడితే ఆధిపత్యం కులస్తులు గెలవచ్చని వారు ఇలాంటి చర్యకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. డిసెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్లో జరిగే మాలల సభకు మాల కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు హాజరు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు బట్టి సత్యనారాయణ వెండి అంజయ్య రాష్ట్ర పులిబిడ్డ చైర్మన్ రాకమ్ శ్రీరాములు జై భీమ్ సైనిక్ గల రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం రాష్ట్ర సంస్థ చైర్మన్ ఎల్మా దేవయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి, భీమసేన, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, మిరుదొడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల రాజేశం, ప్రవీణ్, దార దారస్వామి దార మల్లయ్య బాల నరసింహులు జర్నలిస్టు బండ నర్సింలు మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, జీడిపల్లి లక్ష్మణ్, తోపాటు మాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపూడి యువతేజ కన్నెస్వామి ఆధ్వర్యంలో ఘనంగా మొదటి పడిపూజ

## -హయత్ నగర్ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నేతృత్వంలో అయ్యప్ప మహా పడిపూజ

అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 22 (ప్రజాజ్యోతి)



మర్రిపూడి యువతేజ (కన్నె స్వామి), మర్రిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొదటి మహా పడిపూజ హయత్ నగర్ ప్రియదర్శిని కాలనీ రోడ్ నెంబర్ 10 లో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. హయత్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అయ్యప్ప స్వాములు నేతృత్వంలో ఉదయం నుండి ఘనంగా అయ్యప్ప స్వామికి పూజలు భజన పాటలతో ఆప్రాంగణమంతా స్వామియే శరణమయ్యప్ప పాటలతో మోగిపోయింది. అనంతరం అయ్యప్ప స్వాములకు కార్యక్రమానికి విచ్చేసిన అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ మర్రిపూడి యువతేజ ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులందరికీ ఉంటాయని, ఈ సంవత్సరం కన్నె స్వాములు అయ్యప్ప మాల ధరించడం చాలా సంతోషకరమని 41 రోజులు నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని కొలిచి శబరిమల యాత్రకు వెళ్లేవారు తీసుకోవాలనివారు సూచించారు. శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లేవారు ప్లాస్టిక్ వస్తువులు తీసుకువెళ్తే పరిసరాలు కలుషితం అవుతాయని,గురు స్వాముల సూచనల మేరకే శబరిమల యాత్రకు బయలుదేరాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో హయత్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన గురు స్వామి గుజ్జుల జనార్ధన్, అర్చకులు ప్రవీణ్ శాస్త్రి, గాన కోకిల శ్రీ అచ్యుతం,ఆర్. వెంకట్రావు, ఆర్.రామారావు, ఆర్.కోటేశ్వరరావు, ఆర్. మణిచంద్రరావు,గోపి, తిరుపతిరావు, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వరుణ్, వెంకట్రావు, అయ్యప్ప స్వాములుభారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# భగత్ సింగ్ జీవితం యువత కు స్ఫూర్తిదాయకం

## -ప్రొ:జగ్ మోహన్ సింగ్ హైదరాబాద్ పర్యటన పోస్టర్ ఆవిష్కరించిన జర్నలిస్టులు.

కుత్బుల్లాపూర్ నవంబర్ 23(ప్రజా జ్యోతి )



ఇఅంకితభావం, ధైర్యంతో భారత యువతకు మార్గదర్శకుడిగా నిలిచి, భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన షహీద్ భగత్ సింగ్ విప్లవకర జీవితం దేశ యువతకు స్ఫూర్తిదాయకం అని సీనియర్ జర్నలిస్ట్, కవి మోహన్ బైరాగి అన్నారు.నవంబర్ 26,27తేదీలలో హైదరాబాద్ లో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న భగత్ సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్లపర్యటన కు సంబంధించిన గోడ పత్రికను పీపుల్స్ న్యూస్ ప్రధాన కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు."కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం తన జీవితాన్ని అర్పించాడాని,చిన్న వయసులోనే ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆసక్తి కనబరిచి విప్లవ మార్గం ఎంచుకొని, బ్రిటిష్ పాలనను ఎదిరించిన భగత్ సింగ్ తన ఆలోచనలతో భారత యువతకు ఆదర్శంగా నిలిచాడని" మోహన్ బైరాగి తెలిపారు.ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ హైద్రాబాద్ పర్యటన ను విజయవంతం చేయాలని విద్యార్థులకు, యువతకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టులు శేషారెడ్డి,శ్రవణ్ కుమార్, బాలరాజ్, సాయి, లింగారెడ్డి పాల్గొన్నారు.

# పేకాట రాయుల అరెస్ట్



రాయపోల్ /దౌల్తాబాద్ నవంబర్ 22 ప్రజా జ్యోతి:

దౌల్తాబాద్ మండల పరిధిలోని గోవిందాపూర్ శివారు ప్రాంతంలో పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, దౌల్తాబాద్ పోలీసులు దాడి చేసి పది మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, దౌల్తాబాద్ పోలీసులు పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న పది మందిని అదుపులోకి తీసుకున్నారు. మరి కొంతమంది పారిపోయినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ. 17223, 14 మోటార్ సైకిల్, 11 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# బాలమల్లేశం ని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి



సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :

తినేటిగల దాడితో తీవ్ర అశ్వస్థతకు గురైన బూంపల్లి అక్బర్ పెట్ మండలం విరరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ బాలమల్లేశం గౌడ్ సిద్దిపేట లక్ష్మినార్సింహ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి చికిత్స పొందుతున్న బాల మల్లేశం గౌడ్ ని పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ధర్మారం కుమార్ ధర్మారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ జంగపల్లి అర్జున్ తదితరులు ఉన్నారు.

# ర్యాగింగ్ చేస్తే క్రిమినల్ కేసులు

కుత్బుల్లాపూర్ నవంబర్ 22(ప్రజా జ్యోతి )



ర్యాగింగ్తో విద్యార్థులను ఇబ్బం దులకు గురి చేస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై అవగా హన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ, "ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం. ర్యాగింగ్లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.అదేవిధంగా, ర్యాగింగ్ తాలూకు నైతిక మరియు చట్టపరమైన ప్రభావాలపై విద్యార్థులకు వివరించి, మంచి విలువలను అలవరుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని, ర్యాగింగ్కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ డి.ఐ కనకయ్య,ఎస్. ఐ నాయుడు,ఎస్. ఐ హరీష్,ఎస్.ఐ సత్యనారాయణ,డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, డైరెక్టర్ గోవిందా రెడ్డి,డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, డైరెక్టర్ రమేష్ బాబు మరియు కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: ఎమెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ నవంబర్ 22(ప్రజా జ్యోతి ) మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సాను కూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా వివిధ శుభకార్యాలు, అయ్యప్ప స్వామి మహా పాడి పూజలకు హాజరు కావాలని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఫతేనగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఉన్న డ్రైనేజీ సమస్యను మరోమారు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో స్థానికులు పారిశుద్ధ్యంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గౌతమ్ నగర్ కు విచ్చేసి స్థానికులతో కలిసి పర్యటించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జవాన్లను పిలిపించి వెంటనే పారిశుద్ధ సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా జలమండలి మేనేజర్ అనిల్ కు ఫోన్ చేసి డ్రైనేజీ మ్యాన్ హోల్ ను వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, రామానంద్, జగన్, పాండు నాయక్, భాగయ్య, ఆనంద్ గౌడ్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి

-ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...

బాలానగర్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని ఆయన స్వగృహంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికి చేరే విధంగా చూడాలని, నియోజకవర్గం పార్టీ పటిష్ట పర్చి రానున్న ఎన్నికలలో మంచి ఫలితాలు రాబట్టలని దిశానిర్దేశం చేయాలని కోరారు.

## కార్మికుల జీతాలు పెంచాలి ప్రభుత్వాలు మారినా కార్మికుల బతుకులు మారడం లేదు

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి
- ప్రైవేట్ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి
- ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ




చేవెళ్ల నవంబర్ 22(ప్రజా జ్యోతి): మార్కెట్లో ధరల పెరుగుదలకు అనుకూలంగా కార్మికుల జీతాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామస్వామి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ అధ్యక్షతన ఏఐటీయూసీ మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన కార్మికుల యొక్క జీవితాలు మారడం లేదని మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికుల యొక్క జీతాలు పెరగడం లేదని 2010 నుండి ఇప్పటివరకు వేతన సవరణ చట్టం అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎన్నో కంపెనీలు పుట్టుకొస్తున్నాయని కానీ స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి తక్కువ జీతానికి ఎక్కువ పని గంటలు చేయిస్తున్న కంపెనీలపై కార్మిక శాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదన్నారు. ప్రతి కార్మికుడికి 26వేల జీతం ఇవ్వాలని కార్మిక చట్టాలు అమలు చేయని కంపెనీ యాజమాన్యాలపైన అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డప్పు, శివయ్య, కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు మంజుల, మీనాక్షి, పద్మ, లలిత, రామచందర్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ లో అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ నిర్మాణం



అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 22 (ప్రజాజ్యోతి) రైతులకు అన్ని వసతులతో కూడిన ఆధ్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నూతన మార్కెట్ నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు పి.ఉదయ్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులతో కలిసి ఆయన కోహెడలు నూతనంగా చేపట్టబోయే మార్కెట్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మరియు సంబంధిత అధికారులతో కలిసి కొహెడ లో చేపట్టబోయే నూతన మార్కెట్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర్ చారి,పాలకవర్గం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన నూతన మార్కెట్ నిర్మాణ డిపిఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలుఅందించారు. అనంతరం అధికారులు పాలకవర్గం సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కొహెడ లో మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడతామని అన్నారు. రైతులకు ఉపయోగపడేవిధంగా అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణం ఉంటుందని అన్నారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మార్కెట్ హబ్ గా ఉండేవిధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా సమీకృత మార్కెట్ కూడ నిర్మిస్తామనిఅన్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వార మంచి ఎగుమతులు దిగుమతులు జరుగుతాయని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయమార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు, గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్త, ఇబ్రహీం తో పాటు అధికారులు రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, ప్రాంతీయ సంచాలకులు మల్లేశం, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, లక్ష్మణ్ గౌడ్, రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహరెడ్డి, హర్ష, విజయ్, మురళి, అధికారులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ లో హైడ్రా అధికారుల పర్యాటన

- పార్క్ స్థలాల కబ్జాలపై దర్యాప్తు



మేడిపల్లి (ప్రజాజ్యోతి): మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం నాడు హైడ్రా అధికారులు పర్యటించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 3 వ డివిజన్ సత్యనారాయణ పురం,సాయిప్రియా,సాయి ఐశ్వర్య కాలనీల్లోని ప్రభుత్వ భూములు, పార్క్ స్థలాల కబ్జాలపై స్థానిక కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన హైడ్రా అధికారులు శుక్రవారం నాడు పలు కాలనీల్లో పర్యటించి కబ్జాలకు గురైన పార్క్ స్థలాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ స్థానిక కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమీషనర్ ఆదేశాల మేరకు ఇక్కడ పర్యటించి నిజనిజాలను అడిగి తెలుసుకున్నామని ఇక్కడి పరిస్థితులను అధికారులకు వివరిస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ సత్యనారాయణ పురం, సాయిప్రియా, సాయి ఐశ్వర్య కాలనీల్లో కోట్ల రూపాయల విలువ చేసే పార్క్ స్థలాలను కొందరు కబ్జా దారులు అప్పనంగా నొక్కేయ్యాలని చూస్తున్నారని గతంలో ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన ఎవ్వరూ స్పందించిన దాఖలాలు లేవని ఇప్పుడు హైడ్రా కమీషనర్ కు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు ఇప్పుడు దర్యాప్తు కోసం వచ్చారని ఇప్పటికైనా పార్క్ స్థలాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్ రెడ్డి,దేశగోని శ్రీనివాస్ గౌడ్,జైహింద్ గౌడ్,మల్లారెడ్డి,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన గాంధీ నాయక్

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా టీపీసీసీ ఆదివాసి గిరిజన వైస్ ఛైర్మన్ కె.గాంధీ నాయక్ శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా వారిని సాదరంగా సన్మాన కార్యక్రమం చేశారు ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చ జరిగింది. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగించేందుకు తమ భవిష్యత్తు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో విశేష సేవలు అందించిన క్రియాశీల నాయకులు, గాంధీ నాయక్ వంటి వారికి సముచిత స్థానం లభిస్తుందని, తమ పూర్తి



సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ నాయక్ శంకర్ నరేష్ తిరుపతి నాయక్ రవి నాయక్ చందు నాయక్ వారి వెంట ఉన్నారు.

# ఇందిరా నగర్ నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి

## – మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :

ఇందిరానగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి వల్ల మూసాపేట్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ లో సిసి రోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రోడ్డు పునరుద్ధరణ వల్ల కొన్ని ఇళ్ళు రోడ్డు లెవెల్ కంటే దిగువకు చేరి వర్షాకాలంలో ముంపు సమస్య తలెత్తే అవకాశం ఉందని, అంతే కాకుండా చాలా రోజులుగా బస్తీలలో కలుషిత నీరు సరఫరా అవుతుందని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ను సంప్రదించారు. దీంతో వెంటనే ఆ ప్రాంతంలో పర్యటించి స్థానికుల అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు సమస్యను వివరించి స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు కూడా అక్కడికి చేరుకుని స్థానికులకు ఎలాంటి ఇబ్బందీ



లేకుండా రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కలుషిత నీటి సరఫరా నివారణకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, ఎ.ఈ లు రంజిత్, వర్షిని, తుకారాం, రాజు, నర్సింహ, ప్రభాకర్, మంగమ్మ, బాలరాజు, యాదిలాల్, కృష్ణ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ప్లంబింగ్ కాన్ఫరెన్స్‌లోని ఎడ్యుకేషన్ వాల్ నీటిని ఆదా చేయడానికి స్ఫూర్తినిస్తుంది

శేరిలింగంపల్లి,నవంబర్ 22 (ప్రజాజ్యోతి):

బంగారం, క్రూడాయిల్ వంటి నీరు ఇప్పుడు కొరత వస్తువుగా మారింది.ఏదైనా మూడవ ప్రపంచ విరామాలు ఉంటే అది నీటి కోసం మాత్రమే పోరాడుతుంది.ఉచిత సహజ వనరు అయిన నీటిని ఇప్పుడు ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. ప్రతి సంవత్సరం రూ.82, 600 కోట్ల విలువైన బాటిల్ వార్ అమ్ముడవుతోంది.ఇది 2022, 2030 మధ్య 14.03 శాతం చొప్పున పెరుగుతోంది. భారతదేశం ప్రతి వ్యక్తి సంవత్సరానికి దాదాపు ఐదు లీటర్ల బాటిల్ వాటర్ వినియోగిస్తుంది. ఏటా దాదాపు 9,200 కోట్ల లీటర్ల నీరు అమ్ముడవుతోంది.దాదాపు 150 నమోదిత బ్రాండ్‌లు భారతదేశం అంతటా 6000కి పైగా స్థానాల్లో సీసాలో ఉన్నాయి.జీవించడానికి నీరు చాలా అవసరం.నెమ్మదిగా కానీ స్థిరంగా నీరు డబ్బు ఆర్జించబడుతోంది. కొన్ని మార్కెట్లలో బంగారం మరియు చమురు వర్తకం చేసినట్లే ఇది కూడా ఒక వస్తువుగా వర్తకం చేయబడుతుంది. నీరు కొత్త కరెన్సీగా మారింది.సరిగ్గా ఈ కారణంగానే, ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ ఎగ్జిబిషన్ ప్రాంతానికి వచ్చే సందర్శకులకు ఇష్టమైన ఉత్పత్తిని తయారు చేయడంలో ఎంత నీరు ఉపయోగించబడుతుంది,నీటిని సంరక్షించడానికి వారు ఎలా దోహదపడతారు అనే దానిపై అవగాహన కల్పించడానికి ఒక విద్యా గోడను ఏర్పాటు చేసింది.ఒక టీ-షర్టు ఒక కాటన్ టీ-షర్టును ఉత్పత్తి




చేయడానికి 2720 లీటర్ల నీరు అవసరం.కాబట్టి, చాలా ఎక్కువ టీ-షర్టులు కొనాలనే మీ కోరికను నియంత్రించుకోండి.మీరు నిద్రపోతున్నప్పుడు మీ పాత వాటిని ఉపయోగించండి.ఒక స్మార్ట్‌ఫోన్‌ను ఉత్పత్తి చేయడానికి 12,760 లీటర్ల నీరు అవసరం. కాబట్టి మీ ఫోన్‌ని తరచుగా మార్చకండి. ఫోన్ యొక్క జీవితాన్ని పొడిగించడానికి, దానిని కమ్యూనికేషన్ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించండి.మీరు కొత్త మోడల్ కోసం మీ పాత ఫోన్‌ను విస్మరించినప్పుడు, కొనుగోలు చేయలేని వారికి పాత ఫోన్‌ను ఇవ్వండి.

# సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద ప్రధాన రహదారిలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అలాగే పెండింగ్ ఉన్న రోడ్ల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, రాజీ రెడ్డి, పోశెట్టి గౌడ్, వాలి నాగేశ్వరరావు, ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడి వివాహానికి హాజరైన అతిరథ కాంగ్రెస్ నేతలు



కూకట్ పల్లి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు రవితేజ విద్య దంపతుల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, లక్ష్మీనారాయణ, రేష్మ , ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, నజీర్ భాయ్, అక్బర్, శివ చౌదరి, నితిన్, బండి సుధా, పొన్నం రజిత, మనీ మనీ రాణి, సుభాష్ గౌడ్, కిట్టు, సంధ్య, పులి శివ, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసి డిప్యూటీ మేయర్

మేడిపల్లి (ప్రజాజ్యోతి):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తన పెండ్లి రోజు సందర్భంగా శుక్రవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞాపికను అందచేశారు. అనంతరం ముఖ్యమంత్రి డిప్యూటీ మేయర్ దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా వైద్య విద్యార్థుల వైట్ కోట్ వేడుక

**– అపోలో డాక్టర్ రూమా సిన్హా చేతుల మీదుగా వైట్ కోట్ల అందజేత**

**శేరిలింగంపల్లి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):**

వైద్య విద్యలో అడుగు పెడుతున్న విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన 'వైట్ కోట్ వేడుక'ను అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అపోలో హాస్పిటల్స్ గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రూమా సిన్హా విద్యార్థులకు వైట్ కోట్లు అందజేశారు. ఈ వేడుకలకు అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సీఓఓ అపర్ణా రెడ్డి హాజరయ్యారు.వైట్ కోట్ వేడుక' అనేది మెడికల్ కాలేజీలో చేరడం ద్వారా ఈ గొప్ప వృత్తిలోకి వేస్తున్న తొలి అడుగులు విద్యార్థులకు ఒక చిరస్మ రణీయమైన అనుభవాన్ని ఇస్తాయి. అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ 2024 బ్యాచ్‌కు చెందిన నూట యాభై మంది విద్యార్థులు వైద్య వృత్తిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు స్వాగతం పలికారు. వైట్ కోటులను ధరింప జేశారు. తర్వాత హిప్పోక్రేట్స్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కే మనోహర్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ర్యాంకింగ్స్‌లో భారత్‌లోని టాప్ 20 స్కూల్స్‌లో మంథన్ స్కూల్ కు స్థానం

**-ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్**
**– దేశంలో 16వ స్థానం, తెలంగాణలో 3వ స్థానం**

**శేరిలింగంపల్లి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):**

ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్‌లో భారత్‌లోని టాప్ 20 స్కూల్స్‌లో మంథన్ స్కూల్ కు స్థానం దక్కింది. దేశంలో 16వ స్థానం, తెలంగాణలో 3వ స్థానం చేజిక్కి ంచుకుంది. సమగ్ర విద్యా విధానం, వివిధ విభాగాలలో సాధించిన ప్రతిభకు ఈ గుర్తింపు లభించింది. 2024–2025 సంవత్సరానికి గాను ఈ ఘనత సాధించింది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ 2007లో ప్రారంభమైంది. ఇది అత్యంత విశ్వసనీయమైన సర్వేగా పేరు పొందింది. ఈ సర్వేలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యా నిపుణుల అభిప్రాయాలు తీసుకున్నారు. 8,700 పైగా అభిప్రాయాలు సేకరించి ఈ అంచనా వేశారు. దేశవ్యాప్తంగా ఉన్న 4,000 ప్రాధాన్యం గల పాఠశాలలను వివిధ విభాగాలు, 23 ఉప విభాగాలలో ర్యాంకింగ్ చేశారు. ఈ సందర్భంగా మంథన్ పాఠశాల ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణలో 3వ స్థానం, భారతదేశంలో 16వ స్థానం పొందడం గర్వంగా ఉందన్నారు. ఇది మా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషి ఫలితం అన్నారు. ఈ విజయం మంథన్ పాఠశాల సమగ్ర విద్యా విధానానికి, ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ ఏడాది ర్యాంకింగ్ మంథన్‌ను భారతదేశంలోని టాప్ 20 పాఠశాలలలో ఒకటిగా నిలిపిందన్నారు. తెలంగాణ, హైదరాబాదులో మూడో స్థానం రావడం వరుసగా మూడో సంవత్సరం అన్నారు. యువ మేధస్సులను భవిష్యత్తు కోసం తీర్చిదిద్దే సమగ్ర విద్యను అందించడంపై ఉన్న నిబద్ధతకు ఇది ఓ గుర్తింపు అన్నారు. ఈ మైలురాయిని సాధించడంలో భాగమైన అందరికి అభినందనలు తెలిపారు. పాఠ్య పుస్తకాల విజ్ఞానంపై మాత్రమే ఆధారపడి ర్యాంకులు ఇవ్వదన్నారు. ఇది పాఠశాలలను వివిధ అంశాలపై అంచనా వేస్తుందన్నారు. అందులో అకడమిక్, నాయకత్వం, అధ్యాపకుల నైపుణ్యం, సహ విద్యా కార్యక్రమాలు, క్రీడలు, సామాజిక సేవ, తల్లిదండ్రుల భాగస్వామ్యం, మౌలిక సదుపాయాలు, మానసిక, భావోద్వేగం తదితర అంశాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మంథన్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రుచికా ఉపాధ్యాయ్ మాట్లాడుతూ. ఈ ర్యాంకింగ్ మంథన్ కుటుంబం కృషి, అంకితభావానికి నిదర్శనమన్నారు. ఇది ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందగలిగే వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రేరణ ఇస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.




# సీతారాంపురం అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న కాలే యాదయ్య మాజీ హెూంమంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి





**ప్రజా జ్యోతి నవంబర్ 22**

షాబాద్ మండలం సీతారాంపురం గ్రామంలో అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న కాలే యాదయ్య మాజీ హెూంమంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొనారు సందర్భంలో సీతారాంపురం దేవాలయానికి సంబంధించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని రైతులకు ప్లాట్లు అందించినట్లు సవిత ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యే యాదయ్య చొరవ తీసుకొని రైతులకు కేటాయించిన ప్లాట్లను అందించేలా కృషి చేయాలని సూచించారు. అలాగే దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం తరపున అందించిన నిధులను విడుదల చేయించి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తుల కోరిక మేరకు యాదయ్యను చొరవ తీసుకోవాలని అన్నారు. అలాగే పట్నం అవినాష్ రెడ్డి సైతం రైతులకు న్యాయం చేయాలని అందుకు ఎమ్మెల్యే యాదయ్య కృషి చేయాలని అన్నారు. అటు దేవాలయం ఇటు రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే యాదయ్యను అవినాష్ రెడ్డి కోరారు. అందుకు ఎమ్మెల్యే యాదయ్య సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం తరపున అందాల్సినవి అందించేట్లు కృషి చేస్తానని చెప్పారు.

## రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించండి

**-కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి**



**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ ఎఫ్ కాలనీలో జరుగుతున్న నూతన రోడ్డు నిర్మాణం పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి జిహెచ్ఎంసిడిఈ దామోదర్ రావు తో పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, లెవెల్స్ సరి చూసుకుంటూ రాబోవు కాలంలో కాలనీ వాసులకి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా రోడ్ నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజ్ కుమార్, కాలనీ సభ్యులు దామోదర్ రెడ్డి, కృష్ణ, మధుకర్ రెడ్డి మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైఎం సెక్రటరీ పవన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవీన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**మేడిపల్లి (ప్రజాజ్యోతి):**

పీర్జాదిగూడ కార్పొరేషన్ 22 వ డివిజన్ కార్పొరేటర్ భీం రెడ్డి నవీన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హరి హర పుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన రవీందర్ యాదవ్

## -రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్సీ కవిత

**శేరిలింగంపల్లి,నవంబర్ 22 (ప్రజాజ్యోతి):**



భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కొద్ది సేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. కేంద్రంపై పోరాడిన సమయంలోను,అరెస్ట్, రిలీజ్ అయిన ఘటనల్లోనూ ముందుండి పార్టీ కోసం పని చేసినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఎమ్మెల్సీ కవితను కేంద్రం కుట్ర పూరితంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అన్నారు. చివరికి న్యాయం గెలిచిందని అన్నారు.ఎమ్మెల్సీ కవిత ధైర్య శాలి అని, కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గకుండా తెలంగాణ పౌరుషాన్ని చూపించిందని కొనియాడారు. త్వరలోనే భారాస మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో గులాబీ పోరాటాలు ఉదృతంగా సాగనున్నట్లుగా వెల్లడించారు. ప్రజలు కేసీఆర్ పాలనకు, సీఎం రేవంత్ విధానాన్ని పోల్చి చూసుకుంటున్నారని, తిరుగుబాటు మొదలైందని చెప్పారు. హామీలు ఎగ్గొట్టిన రేవంత్ ను ప్రజలే గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల పక్షాన భారాస నిత్యం పోరాటం చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు అండగా నిలబడుతామని రవీందర్ యాదవ్ అన్నారు.

# మన్మరి గ్రామంలో మద్యపాన నిర్మూలనకై ముందడుగు వేసిన గ్రామ యువకులు

**ప్రజా జ్యోతి నవంబర్ 22**



షాబాద్ మండలం మన్మరి గ్రామంలో మద్యపాన నిర్మూలనకై ముందడుగు వేసిన గ్రామ యువకులు పార్టీలకతీతంగా మన్మరి గ్రామంలో మద్యపానం నిర్మూలించాలని ప్రతి షాపుకు వెళ్లి తెలియజేసిన గ్రామ యువకులు పాజిటివ్ గా స్పందించిన షాపు యజమానులు రేపటి నుండి గ్రామంలో మందు అమ్మిన కొన్న భారీ మూల్యం చెల్లించాల్సిందేయువకులే గా అని కొట్టి పారేస్తే స్పెషల్ టీం రంగంలోకి దిగనుంది తస్మాత్ జాగ్రత్తమందు తాగడం వల్లనే ఎన్నో అనర్థాలు సమస్యలు మన్మరి గ్రామంలో 10 సంవత్సరాల క్రితం మద్యపానాన్ని నిర్మూలించడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది, కొన్ని సంవత్సరాలు అదే క్రమశిక్షణతో గ్రామ ప్రజలు మెలిగి ఎలాంటి సమస్యలు లేకుండా సంతోషంగా జీవనాన్ని గడిపారు.కానీ కొంతకాలంగా ఎవరు పట్టించుకోకపోవడంతో మందు మళ్లీ మన్మరి గ్రామంలో తిష్ట వేసింది. దానికి తోడు మన్మరి గ్రామంలో కుప్పలు కుప్పలుగా సమస్యలు పట్టించుకునే నాయకులు లేరు అధికారులులేరు.హైదరాబాదుకుకూత వేటు దూరంలో ఉన్న మన్మరి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం సిగ్గు పడాల్సిన విషయం పేరుకేమో పెద్దపెద్ద నాయకులు సొంత ప్రయోజనాలకే తప్ప గ్రామ ప్రజలకు ఉపయోగపడని నాయకులు ఎలక్షన్ టైం లో సోపుటప్ హడావుడి చేసి అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాలు ఆడింది ఆట పాడింది పాట ఓవరాల్ గా ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజలే గొర్రెలు ప్రజలే బకరాలు అని ఆవేదన వ్యక్తం చేస్తున్న మన్మరి గ్రామ ప్రజలు.

# తుల్జా భవాని ఆలయం లో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):**



అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు.లింగంపల్లి డివిజన్, తార నగర్ తుల్జాభవాని ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం లో నిర్వాహకులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహొత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెప్పట్టి నిత్య పూజలు, ధ్యానాలతో ఆ స్వామి వారి కృప కటాక్షాలు ఉంటాయన్నారు, ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, విజయ్ శ్రీను, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సురంగల్ అయ్యప్ప సన్నిధానంలో ఈగ శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కొబ్బరి మొక్కలు నాటారు



**మొయినాబాద్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)**

పచ్చదనం పెంచి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అయ్యప్ప భక్తుడు గురుస్వామి కొంగరి రవీందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో మల్లిఖార్జున స్వామి ఆలయం సమీపంలోని అయ్యప్ప సన్నిదానం పరిసర ప్రాంతాలతో పాటు మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద నాటడానికి గురు స్వామి ఈగ శోభన్ రెడ్డి సుమారుగా 50 కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. అయ్యప్ప బక్తులు ఆలయ సన్నిదాన పరిసర ప్రాంతాల్లో నాటారు. ఈ సందర్భంగా గురుస్వామి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల అవసరాల నిమిత్తం, వారి స్వప్రయోజనాల కోసం ఉన్న చెట్లను పూర్తిగా తొలగించడంతో పర్యావరణానికి పెను ముప్పుగా మారిందని అన్నారు. పర్వావరణ సమతుల్యత దెబ్బతింటే మానవాళి మనుగడకు పెను ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. చెట్లను తొలగించడం వలన రాను రాను ప్రజలు ఆక్సిజన్ ను కూడ పొందలేని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంటుందని అన్నాడు. ఆలయాలతో పాటు ప్రతి ఇంటికి వద్ద మొక్కలు నాటుకుంటే ప్రమాదం నుంచి కొంత బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఒక్క చెట్టును నరికితే వంద మంది ప్రాణాలను తీసినట్లేనని చెప్పాడు. అసరాల నిమిత్తం చెట్లు నరికిన మళ్లీ కొత్త మొక్కలను నాటాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. అయ్యప్ప భక్తుల సమక్ష్యంలో ప్రతి ఎడాది కొన్ని మొక్కలను వాడాలని సంకల్పించామని ప్రతి ఒక్కడు పరావరణాన్ని కాపాడటానికి కంకణబద్ధులు కావాలని సూచించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు శోభన్రెడ్డి, ఎం. శివ, విజయ్ గౌడ్, జగన్ రెడ్డి, మహేష్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, అంజియాదవ్, పవన్ రెడ్డి, రాజురెడ్డి, మల్లేష్. మాణిక్ రెడ్డి. అరవింద్ రెడ్డి. మధురెడ్డి, జ్ఞానేశ్వరయాదవ్, ప్రదీప్, మహేందర్ సురేష్, హరిష్, గణేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ మంత్రి శ్రీధర్బే నూతన కర్మాగారాని శంకుస్థాపన

**ముషీరాబాద్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :**

ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్, ఆయిల్ అండ్ గ్యాస్, వైద్య రంగాలకు సంబంధించి అత్యాధునిక హైప్రెసిషన్, లైఫ్ క్రిటికల్ ఉత్పత్తులను తయారు చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన రఘువంశీ గ్రూప్ హైదరాబాద్ నగరంలో తన నూతన అత్యాధునిక కర్మాగారానికి తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిందని రఘువంశీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ వికాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో రూ.300 కోట్లతో రఘువంశీ ఏరోస్పేస్ గ్రూప్ ఈ కొత్త కేంద్రంలో ప్రత్యేకంగా ఆర్ అండ్ డీ, అసెంబ్లింగ్, ఉత్పత్తి మాత్రమే సెప్టెంబర్-25 నాటికి అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. కేంద్రం 8 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలు, రానున్న మూడేళ్లలో 2 వేల మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఇటీవలే యూకేకు చెందిన పీఎంసీ గ్రూప్ ను రఘువంశీ గ్రూప్ కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసీ వీసీ, ఎండీ డాక్టర్ ఇ.విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ పిఎ పాల్గొన్నారు.

## మిసెస్ ఇండియా లెగసీ-24 టాప్ 10లో సుచిస్మితా సాహు



ముషీరాబాద్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :
నగరానికి చెందిన ప్రతిభావంతులైన ప్రొఫెషనల్ సుచి స్మితా సాహు మిసెస్ ఇండియా లెగసీ-24లో ప్రకంపనలు సృష్టించి, ప్రతిష్టాత్మక మిసెస్ డాజింగ్ బ్యూటీ టైటిల్‌ను సంపాదించి టాప్ 10లో స్థానం సంపాదించారని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ధైర్య సాహసాలు, పోలీసు అధికారుల కుటుంబంలో పెరిగిన సుచి క్రమశిక్షణ, సేవ, చిత్తశుద్ధి విలువలతో పెరిగారని అన్నారు. తన తండ్రి ఉద్యోగం కారణంగా దేశమంతా తిరుగుతూ, కొత్త సంస్కృతులకు అనుగుణంగా మారడం, వైవిధ్యాన్ని స్వీకరించడం, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడటం నేర్చుకుందని, ఆమె పెంపకం, పడినా తిరిగి లేవడం, ఒక బలమైన ఉద్దేశంతో నిండిన జీవితానికి బలమైన పునాది వేసిందన్నారు. టాలెంట్ అక్విజిషన్ లో దశాబ్దానికి పైగా అనుభవం ఉన్న సుచి, ప్రముఖ బహుళజాతి సంస్థలు, బిగ్-4 సంస్థ, లండన్ లోని ఒక జర్మన్ ఆటోమొబైల్ దిగ్గజంతో కలిసి పనిచేశారని అన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ ఫార్మా దిగ్గజంతో టాలెంట్ అక్విజిషన్ వ్యాపార భాగస్వామిగా ఉన్న ఆమె, విజయవంతమైన కెరీర్ ను నిర్మించుకుని ఇతరులకు కూడా స్ఫూర్తినిస్తోందని అన్నారు.

## నూతన సీఐని సన్మానించిన బట్టు శ్రీనివాస్




యాచారం, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):
ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ నరసింహారావును మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూనే నిత్యం ప్రజల మన్ననలు పొందాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు. సిఐ మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణయే ధ్యేయంగా పోలీసులు నిత్యం పనిచేస్తు శాంతి భద్రతలకై కీలకపాత్ర పోషిస్తున్నారనిఇందుకోసంప్రజలంతా సహకరించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో నిరంతరం రాజీ లేకుండా పనిచేస్తున్నామని అన్నారు. న్యాయం కావాలని పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి వచ్చిన వారందరికీ సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## జర్నలిస్టు మద్దయ్య పై దాడి చెసిన నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలి.



కుత్బుల్లాపూర్ నవంబర్ 22(ప్రజా జ్యోతి )
డిసిపి, ఎసిపి లను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రభుత్వ భూ అక్రమణల పై వార్త కథనాలు రాసిన సినియర్ జర్నలిస్టు మద్దయ్య పై దాడి చెసిన నిందితుల పై కఠిన చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డిసిపి, ఎసిపి లను ఆదేశించారు. జర్నలిస్టు మద్దయ్య పై జరిగిన దాడి విషయం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,దాడికి గురైన జర్నలిస్టు మద్దయ్య,మాలమహా నాడు నేత బొట్టు నర్సింగ్ రావు లు డిల్లీ పర్యటనలో వున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఫొన్ లో వివరించారు. వెంటనే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య పేట్ బషిరాబాద్ డిసిపి కోటిరెడ్డి, మేడ్చల్ ఎసిపి లకు ఫొన్ చెసి సంఘటన పై ఆరా తీసి నిందితుల పై బిఎన్.ఎస్,ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టం కింద కేసు నమోదు చెసినందున విచారణను త్వరగా పూర్తి చెసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనె స్పందించి న చైర్మన్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జర్నలిస్టు మద్దయ్య లు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ సైబారబాద్ కమిషనరేట్ పరిధిలో ని దుండిగల్ పొలీస్ స్టేషను పరిధిలో ప్రభుత్వ భూములను,చెరువును అక్రమించి వెంచర్ చెస్తున్న త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ అక్రమాలు భూ కబ్జాల పై వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్య పై పథకం ప్రకారం సాముహిక దాడిచేసిన దుండగులైన సుధాకర్ తదితరులను తక్షణమె అరెస్టు చేయాలన్నారు.బాచుపల్లి మండలం బౌరం పేటలో ని డిపి పల్లి లోని సర్వే నెంబర్181,282, 184,187, 188,199 లో ఎఫ్.టిఎల్ భూమిని అక్రమించి వెంచర్ నిర్మాణం చెస్తున్నార న్నారన్నారు. ఈ భూ అక్రమాల పై వరుస కథనాల రాయడంతో స్పంది ంచిన తహసీల్దారు, నీటి పారుదల శాఖ అధికారుల విచారణకు వెళ్ళిన సమయంలో వార్త సేకరణకు ఇతర జర్నలిస్టు లతో కలిసి వెళ్ళిన జర్నలిస్టు మద్దయ్య పై ఒక్కసారిగా త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ యండి సుధాకర్ అదేశాలతో పది మంది దుండగులు బాల్ రెడ్డి,భూపాల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, చిన్నారెడ్డి,వెంకట్ తదితర దుండగుల ముఠా సాముహిక దాడి చెసి గాయపర్చారన్నారు. నిందితుల పై దుండిగల్ పోలీసులు బిఎన్ ఎస్ ,ఎస్సీ,ఎస్టి ఆత్యాచార్యాలు నిరోధక చట్డం కింద కేసులు నమోదు చెసినందున పోలీసులు విచారణ పూర్తి చెసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములు చెరువులను అక్రమణల పై రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా కొరడ జులిపిస్తున్న నేపథ్యంలో ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ భూములను కాపాడెందుక వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్య కు రక్షణ కల్పించాలన్నారు.

## నేత్రపర్వంగా అయ్యప్ప స్వామి పడిపూజ





**- రామన్నగూడ గ్రామంలో అయ్యప్ప పడిపూజ ఏర్పాటుచేసిన పెద్దోళ్ల దయాకర్**

**- అయ్యప్ప స్వామి పడిపూజ లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య**

చేవెళ్ల నవంబర్ 22(ప్రజా జ్యోతి):
చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని శుక్రవారం చేవెళ్ల మండల బిఆర్ఎస్ యువజన నాయకులు పెద్దోళ్ల దయాకర్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ నేత్రపర్వంగా నిర్వహించారు. అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప శరణం.. శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో రామన్న గూడ ప్రాంతమంతా మారుమోగింది. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు. అష్టాదశ కలశాలతో .. అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడి పూజను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి మహా శివుని అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు.పడి పూజకు చేవెళ్లతో పాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అయ్యప్పకు అభిషేకాలు, విశేష పూజలు



నిర్వహించారు. అయ్యప్ప భక్తి గీతాలు, భజనలతో రామన్నగూడ గ్రామం మార్మోగింది. పడిపూజ అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అలాగే కన్నె స్వాములు, గురు స్వాములను దయాకర్ శాలువాలతో సన్మానించి ఆశీర్వాదం పొందారు. మంత్రోచ్చరణ మధ్య పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్పను స్మరిస్తూ పాటలు పాడి భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ళ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, రామన్నగూడ గ్రామ మాజీ సర్పంచ్ నదిమొళ్ళ లావణ్య శంకర్, నాయకులు మర్పల్లీ కృష్ణారెడ్డి, శంకర్, మల్గరి వైభవ్ రెడ్డి, మాణిక్య రెడ్డి, మాధవరెడ్డి, బండారి ఆగి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా, వివిధ గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్‌ఫీస్ట్ ఫాంటాస్టిక్ 4డి కోటెడ్ వాఫర్ విడుదల

ముషీరాబాద్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :

ఐటిసి సన్‌ఫీస్ట్ఫాంటాస్టిక్ మొట్ట మొదటిసారిగా వినూత్నమైన సన్‌ఫీస్ట్ ఫాంటాస్టిక్4డి కోటెడ్ వాఫర్ ని విడుదల చేసినట్లు వెల్లడించింది. కోటెడ్ వాఫర్ స్నాకింగ్ అనుభవాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్లడానికి ప్రత్యేకంగా ఇది రూపొందించబడింది. సన్‌ఫీస్ట్ ఫాంటాస్టిక్ 4డి బార్, అస్సలు వదులుకోలేనట్టి నాలుగు ప్రత్యేకమైన లేయర్‌ల కలయికను కలిగి ఉంది. వీటిలో కరకరలాడే వాఫర్, మృదువైన కారామెల్,అధిక పాలతో కూడిన చాకో, వేయించిన వేరుశెనగలు ఉంటాయి. ఈ విభాగంలో ఈ తరహా బార్ విడుదల కావటం ఇదే తొలిసారి. జెన్ జెడ్ ఐకాన్స్ సిద్ధాంత్ చతుర్వేది ప్రముఖ దక్షిణ భారత నటి శ్రీలీలను బ్రాండ్ అంబాసిడర్‌లుగా ఈ బ్రాండ్ ఎంచుకుంది. జెన్ జెడ్ వినియోగదారులను ఈ వినూత్న ఉత్పత్తి లక్ష్యంగా చేసుకుంది. ఉత్సాహాన్ని కోరుకోవటంతో పాటుగా తమ స్నాకింగ్ ఎంపికలలో ప్రత్యేకమైన, కొత్త అనుభవాలను వారు కోరుకుంటారు. ఈ 4డిని కొరికిన ప్రతిసారి వినూత్నమైన రుచి, అనుభవాన్ని అందిస్తుంది. ఇది దేశ వ్యాప్తంగా చాకో ప్రేమికులకు తిరుగులేని విందంగా మారుతుంది.గత కొన్ని సం.లుగా ఫాంటాస్టిక్




బ్రాండ్ బలమైన వినియోగదారు ఫ్రాంచైజీని పొందడం ద్వారా అత్యంత పోటీతత్వ విభాగంలో గణనీయమైన పురోగతిని సాధించింది. కొత్త బ్రాండ్ అంబాసిడర్‌లు, సిద్ధాంత్ చతుర్వేది, శ్రీలీల, ప్రచారానికి నేతృత్వం వహిస్తుండటంతో ఫాంటాస్టిక్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. కోటెడ్ వాఫర్స్ విభాగంలో బలమైన ప్రభావం చూపేందుకు ఐటిసి నిబద్ధతను సన్‌ఫీస్ట్ ఫాంటాస్టిక్ 4డి నొక్కి చెబుతుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# సురంగల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

మొయినాబాద్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ పాఠశాలలో ఆర్థికంగా బలహీనంగా ఉన్న పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తారని విద్యార్థుల విద్యను ప్రోత్సహించడం భినంద నీయమని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీర్ అన్నారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన దాత మేకల మల్లేష్ కురుమ స్వచ్ఛందంగా ముందుకొచ్చి శుక్రవారం విద్యార్థులకు శనివారం ప్రత్యేకంగా 50 మంది విద్యార్థులు ధరించడానికి దుస్తులను (యూనిఫామ్ ను ) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థుల ప్రోత్సహించాలనే దృఢ సంకల్పంతో మేకల మల్లేష్ ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో పాఠశాలకు డోనేట్ చేస్తున్నారని చెప్పారు. ఆయన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్య కోసం ఆలోచన చేసి వారిని తట్టి ప్రోత్సహించడం, వారి సేవలు ఆమోఘం అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వాలు చేస్తున్న కృషితో పాటు గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదవి ఉన్నతంగా స్థిరపడినవారు ముందుకొ. పాఠశాలకు సేవలు అందిస్తే విద్యాబోధన చేసే ఉపాధ్యాయులలో మరింత ఉత్సహం వస్తుందని చెప్పారు. మేకల మల్లేష్ గతంలో పాఠశాలకు కుర్చీలు, టేబుల్స్ ఇవ్వడంతో పాటు ప్రస్తుతం పాఠశాల విద్యార్థు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు కలిగే వాతావరణం కనిపించే విధంగా మంచి దుస్తులు పంపిణీ చేశారని చెప్పారు. ప్రతి ఒక్కరు మల్లేష్ ను స్ఫూర్తిగా తీసుకుని




పాఠశాలకు తమ తోచిన సహాయం చేస్తే పాఠశాల ప్రైవేట్ పాఠశాలకు దీటుగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రాధ, గ్రామ యువ నాయకులు గుమ్మళ్ల సీతారాంరెడ్డి, బేగరి రాజు, బొర్ర జగన్, నిర్దుల మహేందర్రెడ్డి, చేగూరి విజయ్ గౌడ్, దుర్గం పాండుయాదవ్, నిర్దుల ప్రశాంత్రెడ్డి, పి విజయ్, దుర్గం శంబుయాదవ్, పి మహిపాల్, బైండ్ల సన్ని, విజయలక్ష్మి, ఎన్ నర్సిములు, బి .లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలు కాదు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలి

- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లి
- జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మధుసూదన్ రెడ్డి

యాచారం, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):



మండల పరిధిలోని చింతుల్లలో శుక్రవారం సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహసభలు ఆ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వేస్లి, జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మధుసూదన్ రెడ్డి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూనే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పలు కంపెనీలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఉఫాధి పరిశ్రలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఫార్మా సీటి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న సందర్భంగా సంబరాలు జరుపుతున్నారు కానీ ప్రజా సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సిపిఐ (ఎం) సమరశీల పోరాటాలు చేస్తూ,ప్రజల పక్షాన ఎర్రజెండా ఎప్పటికీ అండగా ఉంటుందని నిరంతరం ఉద్యమాలు చేపడుతుందన్నారు. చింతుల్ల గ్రామ 1వశాఖ కార్యదర్శిగా యం, జే, వినోద్ కూమార్, 2వ శాఖ కార్యదర్శిగా గా యం, ఆర్ భగత్ 3వ శాఖ కార్యదర్శిగా యం, మహెందర్,లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మహ సభలలో నాయకులు పగడాల యాదయ్య, బోడ సామేల్, మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందునాయక్, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

– ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఏఓ నరసింహారావు



చేవెళ్ల నవంబర్ 22(ప్రజా జ్యోతి):

పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి (డిఏఓ) నరసింహారావు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరు తనిఖీ చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చేవెళ్ళ మండల పరిధిలోని అలూర్ రెవెన్యూ పరిధిలో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి (డిఏఓ) నరసింహారావు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. రైతులు దళారులను నమ్మదని సూచించారు. ప్రభుత్వం కొనుగోలు చేసే కేంద్రాలలో పత్తిని ధాన్యాన్ని అమ్మాలని కోరారు. రైతులకు పలు సూచనలు ఇచ్చారు. జేడితో పాటు చేవెళ్ళ వ్యవసాయ అధికారి శంకర్ లాల్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మార్కెట్ కమిటీ సెక్రటరీ మహేందర్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 12వ ఐపీసీ సర్టిఫికేట్ ప్రోగ్రామ్



ముషీరాబాద్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :

కేర్ హాస్పిటల్స్ నాంపల్లి విజయవంతంగా 12వ నేషనల్ ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్(ఐపీసీ) సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. లక్డీకపూల్‌లోని హాంప్షైర్ ప్లాజా హెూటల్‌లో జరిగిన ఈ రెండు రోజుల(22, 23) కార్యక్రమం, ఆరోగ్య సంరక్షణ సదుపాయాల్లో రోగులను ఇన్ఫెక్షన్ల నుండి కాపాడటానికి అవగాహన పెంచడం, భద్రమైన ఆరోగ్య శ్రేయోభివృద్ధిని పెంపొందించడానికి ఐపీసీ యొక్క కార్యక్రమాల ప్రాముఖ్యతను తెలియజేసింది. కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్, నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.కె.హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డా.సామి(చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్), డా.ముస్తఫా అఫ్జల్(కన్సల్టెంట్-క్లినికల్ మైక్రోబయాలజీ, ఐపీసీ ప్రోగ్రామ్ డైరెక్టర్, కేర్ హాస్పిటల్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు రాజీవ్ చౌరే, గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ క్వాలిటీ, ఆపరేషన్స్, ఎస్.ఎస్.జీ, గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డా.రంగారెడ్డి, ఐఎఫ్ సీఏఐ అధ్యక్షుడు డా.విన్సీ అశోక్ త్రిభవన్, నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్, కేర్ హాస్పిటల్స్ డా.ఎంఎస్.రత్నమణి, కన్సల్టెంట్ క్లినికల్ మైక్రోబయాలజిస్ట్, ఐసీఓ, అపోలో హాస్పిటల్స్ డా.సాయిశ్రుతి, కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్, నేషనల్ హెడ్, శంకర ఐ ఫౌండేషన్ ఇండియా, శైలేష్ మెహతా, డైరెక్టర్ ఐఎన్ ఎంసీ మెడోవేషన్, బెంగళూరు, డా.సఫా మునీర్ అహ్మద్, క్లినికల్ మైక్రోబయాలజిస్ట్, హెచ్.ఐ.సీ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా.సబా జావేద్, కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్, రామకృష్ణ కేర్ హాస్పిటల్స్, రాయ్‌పూర్, డా.నిరుపమ పద్మజ, కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్, ఐసీఓ, ఫెర్నాండెజ్ హాస్పిటల్ తో పాటు దేశం నలుమూలల నుండి ప్రముఖ పైద్య నిపుణులు, మైక్రోబయాలజీ నిపుణులు, ఇన్ఫెక్షన్ కంట్రోల్ స్పెషలిస్టులు పాల్గొన్నారు.